నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శనివారం 03 జూన్ 2023

రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవాల్లో రైతు వేదికల్లో రైతు దినోత్సవాలను నిర్వహించాలని మండల వ్యవసాయాధికారి మహేష్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో రాష్ట్ర సాధన నుంచి నేటిదాకా పదేండ్లకు చేరుకున్న తరుణములో వ్యవసాయ రంగంలో ప్రవేశ పెట్టిన పథకాల గురుంచి, రాబోవు కాలములో వ్యవసాయ రంగములో మరింత అభివృద్ధి దిశగా పయణించేందుకు సూచనలు తెలియజేయుటకు నేడు మండలంలోని తాడిచెర్ల, పెద్ద తుండ్ల, కొయ్యూరు, రుద్రారం రైతువేదికలలో రైతులకు ఉదయం 9గంటలకు అయా రైతువేదిక లో రైతు దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధి ప్రజాప్రతినిధులు, రైతు బంధు సమితి కోఆర్డినేటర్లు, సభ్యులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

స్వరాష్ట్ర కలను నిజం చేసిన ఘనత సోనియాగాంధీదే...

మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

స్వరాష్ట్ర కలను కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ నిజం చేసిందని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి,మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే జాతీయ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఏర్పడి పదవ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు,తెలంగాణ సాయుధ పోరాటంలో పాలుపంచుకున్న వారిని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జిల్లా కీలక పాత్ర

రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ ఉద్యమ చరిత్ర లో వరంగల్ జిల్లా కీలక పాత్ర పోషించిందని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు.శుక్రవారం వరంగల్ ఐడీఓసీ నిర్మాణ స్థలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండా ప్రకాష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా 2014-15లో తలసరి ఆదాయం రూ. 82,084 ఉండగా 2020- 21కి రూ.1,71,111కు పెరిగిందన్నారు. రైతు బంధు ద్వారా ఇప్పటివరకు రూ. 1204.105 కోట్లు, ప్రమాదవశాత్తు చనిపోయిన రైతు కుటుంబాలకు రూ. 98.05 కోట్లు వారి ఖాతాలలో జమ చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో కేసీ ఆర్ కిట్‌లు, కంటి వెలుగు ద్వారా ఉచిత కంటి పరీక్షలు పకడ్బందీగా చేపట్టామన్నారు మన ఊరు-మనబడి , మన ఊరు - మన బస్తీ ద్వారా జిల్లాలో 645 ప్రభుత్వ స్థానిక పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. 52,057 మంది పిల్లలకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించామన్నారు. పల్లె ప్రగతి, హరితహారం ద్వారా 2115 5.998 మొక్కలు నాటామన్నారు. పాకాల సరస్సు వద్ద రూ. 1.20 కోట్లు, కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం అభివద్ధికి రూ. 29 లక్షలు, పురావస్తు ప్రదర్శనశాల నిర్మాణానికి రూ.4 కోట్లతో అభి వృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ఆసరా పెన్షన్ల కింద మొత్తం 1,26,734 మంజూరు చేశామన్నారు. 2,66,749 మంది కుటుంబాలకు రూపా యికే కిలో బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రీ మెట్రిక్స్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ మంజూరు చేశామన్నారు. అంబే ద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి కింద 22 మంది విద్యార్థులకు విదేశీ విద్య అభ్యసించేందుకు రూ.4,46,86,400 మంజూరు చేశామన్నారు. .మహాత్మ జ్యోతిరావు పూలే విదేశీ విద్యా నిధి కింద 35 మంది విద్యార్థు లకు రూ. 6.40 కోట్లను, 10 మంది మైనార్టీ విద్యా ర్థులకు రూ. 20 లక్షల్యాల ర్షిప్ ఇచ్చినట్టు తెలిపారు. దళిత బంధు ద్వారా జిల్లాలో 303 యూనిట్లకు రూ.30.30 కోట్లు కేటా యించి గ్రౌండ్ చేశామన్నారు. 3271 గిరిజనులకు అటవీ హక్కు పత్రాలను మంజూరు చేసారన్నా రు. నిరుద్యోగలకు ఉపాధి కోసం సంగెం, గీసు కొండ మండలాల్లోని చింతపల్లి శాయంపేట గ్రామాల పరిధిలో 1200 ఎకరాల్లో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు నిర్మిస్తున్నామన్నారు. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 1.50,000 మంది కార్మికుల కు ఉపాధి అవకాశాలు లభించ నున్నాయని తెలిపారు. తొలి సారిగా సీఎం కప్ 2023లో మండల, జిల్లా స్థాయిల్లో క్రీడలు నిర్వ హించి, జిల్లా నుండి 257 మంది క్రీడాకా రులను రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. చాలా విభాగల్లో బంగారు, సిల్వర్, కాంస్య పథకాలు సాధించిన క్రీడాకారులకు అభినందించారు. అదనపు కలెక్టర్‌లు అశ్వని తానాజీవాకాడే, శ్రీవత్స, ఆర్డీవో మహేందర్ జి పాల్గొన్నారు.



ములుగు జిల్లా అభివృద్ధిపై సీఎం పత్యేక శ్రద్ధ

శాసనమండలి ప్రభుత్వ విప్ ఎమ్మెస్ ప్రభాకర్‌రావు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలను మిగతా జిల్లాలకు తలమానికంగా తీర్చిదిద్దుతున్నారని శాసనమండలి ప్రభుత్వ విప్ ఎమ్మెస్ ప్రభాకర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవి ష్క రించారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వినూత్న విప్లవాత్మక పథకాలకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుడుతున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, పేదల పక్షపాతిగానిలుస్తున్నారన్నారు. ఐదు దశాబ్దాల పాటు జరిగిన ఉద్యమాల ఫలితంగా, ప్రజల ఆకాంక్ష నెరవేరింన తరువాత నేడు రాష్ట్రమంతటా దశాబ్ది ఉత్సవాలు చరిత్రలో గొప్ప వేడుకలుగా నిలిచిపోనున్నాయన్నారు. నేటి నుండి 21 రోజులపాటు పండుగ వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించనున్నామని అన్నారు. ములుగు జిల్లాకు వైద్య కళాశాల, గిరిజన విశ్వ విద్యాలయాన్ని కూడా కేటాయించారన్నారు. జిల్లా కేంద్రంలో సమీకృత జిల్లా కార్యాలచత సముదాయ భవనం (కలెక్టరేట్)ను రూ.65 కోట్లతో అనుమతి మంజూరు చేశారన్నారు. త్వరలో ప్రారంభంకానున్నాయని తెలిపారు. జిల్లాలో రైతు బంధు ద్వారా ఇప్పటి వరకు 6లక్షల83వేల23మంది రైతులకు రూ.6వందల45కోట్ల29లక్షలు వారి ఖాతాలలో జమ చేశామన్నారు. రైతు భీమా ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 963 మంది రైతు కుటుంబాలకు రూ. 48 కోట్ల 15 లక్షలు అందజేసినట్టు తెలిపారు. జమ చేయడం జరిగినదనీ, 6701 మంది రైతులకు 225 ట్రాక్టర్లు, 6476 ఇతర యాంత్రిక పనిముట్లను 12 కోట్ల 8 లక్షల రూపాయలతో పంపిణి చేయడం జరిగినదన్నారు.ఈ తెలంగాణ ఏర్పాటైన తర్వాత ప్రభుత్వం ములుగు జిల్లాలో నక్సల్ బెడదను అదుపు చేయగలిగాం. మేడారం మహా జాతర సమయంలో సుమారు 10 వేలమందిపోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుపకుండా శాంతియుతంగా నిర్వహించామన్నారు. గోదావరి ప్రాంతాలు, ఇతర ప్రాంతాలను ప్రభావితం చేస్తున్న, వరద విపత్తు సమయంలో, పౌరులను రక్షించడంలో, పునరావాసం కల్పించడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. అదనంగా రెవెన్యూ ఆపరేషన్ల కోసం శిక్షణ పొందిన ప్రత్యేక ఎస్డీఆర్ఎఫ్ బందాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ప్రభుత్వం షీ టీం, సైబర్ సెల్ , క్లూస్ టీం, టాస్క్ ఫోర్స్ వంటి ప్రత్యేక విభాగాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. పేరూరు, వాజేడు, కన్నాయిగూడెం తదితర ఏజెన్సీ ప్రాంతాల్లో కొత్త పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఆలుబాక , కన్నాయిగూడెంలలో సిఆర్పిఎఫ్ క్యాంపులు, జాకారంలో పోలీస్ శిక్షణ కేంద్రం, చల్వాయిలో ఫైరింగ్ రేంజ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అంతకుముందు అమరవీరుల స్తూపం వద్ద , ప్రభుత్వ విప్, జడ్పీ చైర్మన్, కలెక్టర్, ఎస్పీ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్, జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ గౌస్ ఆలం, ఐటీడీఏ పీవో అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు త్రిపాఠి, అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్, ఓఎస్డీ అశోక్ కుమార్, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, ములుగు జడ్పిటిసి సకినాల భవాని, వెంకటాపూర్ జెడ్పిటిసి గై రుద్రమదేవి,డిఆర్ఓ కే రమాదేవి జెడ్పి సీఈవో ప్రసన్న రాణి, కలెక్టరేట్ ఏఓ విజయభాస్కర్, వైద్యాధికారి అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, ఉద్యానవన శాఖ అధికారి రమణ, డిఏఓ గౌస్ హైదర్, డీపీఆర్ఓ రఫిక్, సీపీఓ ప్రకాష్ డీఈవో పానిని, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, డిడబ్ల్యూఓ ప్రేమలత పాల్గొన్నారు.

ప్రగతి ఫలాలను అందుకుంటున్న ప్రజలు

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-జనగామ





తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ప్రజలు ప్రగతి ఫలాలను అనుభవిస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం జనగామ కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల ఉత్సవాల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లా ప్రగతి రూపొందించిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై రూపొందించిన సందేశంపై ప్రసంగించారు. అంతకుముందు అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. కార్యాలయ ప్రాంగణంలో చేనేత జౌళి శాఖ, విజయ డైరీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. అనంతరం కేజీబీవీ జనగామ, రఘునాథపల్లి, లింగాల గణపురం, సెంట్ పాల్స్ మైత్రి కళాక్షేత్రం పేరిణి సంతోష్, కళాబృందాలతో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, తాటికొండ రాజయ్య, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పాగాల సంపత్‌రెడ్డి, డిసిపి సీతారాం, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, జనగామ జిల్లా పుర ప్రముఖులు తెలంగాణ ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సత్యవతి రాథోడ్ నివాళి

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత పూలు చల్లి నివాళులర్పించారు. జెడ్పి చైర్‌పర్సన్ అంగోత్ బిందు, జిల్లా కలెక్టర్ కె శశాంక, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్న రాణి, మర్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్ రెడ్డి , తేళ్ల శ్రీను గారు, గోగుల రాజు గారు,వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



మన బస్తి - మన బడి కార్యక్రమము కింద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేవిధంగా మౌలిక వసతులు కల్పించి ప్రతి ఒక్కరికి డిజిటల్ క్లాసుల ద్వారా ఉచితంగా నాణ్యమైన విద్య అందించేలా కృషి చేస్తుందని, తల్లిదండ్రులందరు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జంగేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన పాఠశాల కరపత్ర ఆవిష్కరణలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా జంగేడు పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని, ప్రతిసంవత్సరం జంగేడు పాఠశాల నుంచి ట్రిపుల్ ఐటి బాసరకు విద్యార్థులు ఎంపికవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందుతోందన్నారు. ప్రభుత్వం విద్యాభివద్ధికి కల్పిస్తున్న ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్, ఎన్ఎంఎంఎస్, ఉచిత పాఠ్యపుస్తకాలు,ఈ సంవత్సరం నుంచి ఉచిత నోటు పుస్తకాలు కూడా అందిస్తున్నారని అన్నారు. బాలికలకు కరాటేలో శిక్షణ , కోడింగ్‌లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారని అన్నారు. పోషక విలువలతో కూడిన భోజనం లాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవడానికి , తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిభావంతులుగా రూపొందడానికి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ బుర్ర రమేష్, మాజీ ఎంపీపీ రఘుపతిరావు, మేకల సంపత్ గారు ఉపాధ్యాయులు బాలశౌ రెడ్డి, సుభాకర్ రెడ్డి,హనీఫ్ ,బాబురావు, రామ్ ధన్ ,షరీఫ్, రవీందర్, విజయలక్ష్మి, వాణి, ముస్తాక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి : ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట



అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని దుంపలగూడెం గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పిఎసిఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా సీతక్క హాజరై మాట్లాడారు. రైతే రాజు అని చెప్పే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోకుండా, పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులను అప్పులపాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వకుండా మోసం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు, రైతన్న కష్టపడి పండించిన పంటకు కూడా ఆంక్షలు విధిస్తూ, మిల్లర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయకుండా, క్వింటాకు 10 కిలోల తరుగును విధిస్తూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్నాయని ఆరోపించారు. ములుగు జిల్లాలో వరి ధాన్యం సాగు ఎక్కువ అని తెలిసిన మిల్లులను కేటాయించలేదన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా కొన్న ధాన్యపు బస్తాలు అక్కడే ఉన్నాయని, సరైన వసతులు లేక అకాల వర్షాల వల్ల తడిసిపోయాయన్నారు. వాహనాలు రాక రవాణా జరగక రైతులు వాహనాలకు డబ్బులు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఇసుక రవాణాకు ఉచితంగా దొరికే వాహనాలు ధాన్యాన్ని ఎగుమతి చేయడానికి దొరక్కపోవడం విడ్డూరమని అన్నారు. ములుగు లారీ అసోసియేషన్ కూడా రైతన్న పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు. సకాలంలో వాహనాలు పెట్టి ధాన్యాన్ని తరలించాలని వేడుకుంటున్నామన్నారు. ప్రభుత్వాలు వెంటనే పండించిన ప్రతి గింజను తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మిల్లర్ల ఆగడాలను అరికట్టాలని, కొనుగోలు కేంద్రాల్లో సరైన మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాలి అని అన్నారు. పంట నష్టం వాటిల్లితే పరిహారం కల్పించాలని, లేదంటే రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని అన్నారు. కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, పెండెం శ్రీకాంత్, జెట్టి సోమయ్య, పాలడుగు వెంకటకష్ణ, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆకుతోట చంద్రమౌళి, చింతనిప్పుల భిక్షపతి, వంగ రవి యాదవ్, గుండెబోయిన అనిల్ యాదవ్, సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, సూడి సత్తిరెడ్డి, సామ చిట్టిబాబు, బొల్లు కుమార్, మూడ్ ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

60 ఏండ్ల ఆకాంక్ష సోనియాగాంధీ నెరవేర్చింది : సీతక్క

నవతెలంగాణ- ములుగు



60 ఏండ్ల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సోనియాగాంధీకే దక్కిందని ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కెసిఆర్ 10 యేండ్ల పాలనలో ఏ ఒక్క వ్యక్తికి న్యాయం జరిగింది లేదని అన్నారు. 1200 మంది ప్రాణ త్యాగాలను చూసిన సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందన్నారు. నేడు ఉద్యోగాలు, ఉపాధి లేదన్నారు. కేసీఆర్ పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆశయాలు అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే తెలంగాణ ఉద్యమకారులకు నెలకు రూ.25వేల గౌరవ పెన్షన్, ప్రైవేట్ సంస్థల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే అన్నారు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే ఉద్యో గాల భర్తీ, నిరుద్యోగులకు రూ.4 వేల భృతి యువతకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆదుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్‌ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,నల్లెల భరత్ కుమార్, బండి శ్రీనివాస్,సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి,ములుగు పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్‌సింగ్. ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి, గుండబోయిన నాగలక్ష్మి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, సహకార సంఘం మాజీ చైర్మన్ కునురి అశోక్ గౌడ్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజుశంకరయ్య,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి మధు, జిల్లా సీనియర్ నాయకులు కొండం రవీందర్ రెడ్డి, చింత నిప్పుల భిక్ష పతి, యాసం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కానుక.. సోనియా గాంధీ కృషి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి



సోనియాగాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని కానుకగా ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కల సాకారం అయిందని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ సెంటర్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గండ్ర సత్యనారాయణరావు, డీసీసీ ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో, అంబేద్కర్ చౌరస్తాలో జెండా ను ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సోనియా గాంధీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జీఎస్సార్ మీడియా తో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 1200మంది యువకులు ఆత్మ బలిదానం చేసుకున్నారని, అది చూసి సోనియా గాంధీ చలించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చినట్లు జీఎస్సార్ గుర్తు చేశారు. ఈరోజు నుండి 21 రోజుల పాటు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట సీఎం కేసీఆర్ ప్రజాధనాన్ని దుర్విని యోగం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, ముఖ్య నాయకులు గద్దె సమ్మిరెడ్డి, గంట దేవేందర్ రెడ్డి, విన్నపురెడ్డి మహేష్ రెడ్డి, వెంపటి భువన సుందర్, బుర్ర కొమురయ్య, బట్టు కరుణాకర్, అంబాల శ్రీనివాస్, పోనకంటి శ్రీనివాస్, భౌతు రాజేష్, పిప్పాల రాజేందర్, నగునూరి రజనీకాంత్ గౌడ్, సుభాష్, ఉస్మాన్, బుర్ర రజనీకాంత్ గౌడ్, పథ్వీరాజ్, తోట రంజిత్ తదితరులు ఉన్నారు.



తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది

ఎమ్మెల్సీ, రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం 9 వసంతాలు పూర్తి చేసుకునే సమయానికి అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. శుక్రవారం రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన ఎమ్మెల్సీ రైతు బంధు సమితి అధ్యక్షులు భూపాలపల్లి సెంటర్ లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరిగిన అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ తన సందేశం అందించారు. గత 9 సంవత్సరాలుగా అభివద్ధిలో అగ్రగామిగా, దేశానికి ఆదర్శంగా నిలిపారని పేర్కొన్నారు. రాష్ట్ర దశాబ్ద ఉత్సవాలను 21 రోజుల పాటు జూన్ రెండు నుంచి జూన్ 22 వరకు ప్రభుత్వం పండగ వాతావరణం లో వైభవోపేతంగా నిర్వహిస్తుందని అన్నారు. జిల్లాలోని 1, 08 ,197 మంది రైతులకు 961 కోట్ల రైతుబంధు, 93,550 మంది రైతులకు 71.5 కోట్లు రుణమాఫీ, ప్రమాదవశాత్తు మరణించిన 1405 రైతు కుటుంబాలకు 70.25 కోట్ల రైతు బీమా సహాయాన్ని అందించామని అన్నారు. 6598 మంది రైతులకు 113 కోట్ల 60 లక్షలతో వ్యవసాయ యాంత్రీకరణ, 12 కోట్ల ఖర్చుతో 17 వేల 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 5 గోడౌన్ లు, 4686 మంది రైతులకు 36.06 కోట్లతో బిందు తుంపరి సేద్యం సాగు ప్రోత్సాహకాలు అందించామని అన్నారు. 93 కోట్ల 35లక్షలతో 315 చెరువుల పునరుద్ధరణ, 24.44 కోట్లతో చెక్ డ్యామ్‌ల నిర్మాణం, 14.5 కోట్లతో రామప్ప ఫీడర్ ఛానల్ , కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో జిల్లాలో సాగు విస్తీర్ణం పెరిగిందని అన్నారు. జిల్లాలో 59,051 వ్యవసాయ కనెక్షన్లకు 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తున్నామని అన్నారు.సంబంధ వర్గాల సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాలకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు. గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారని, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల కోసం 22 రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వయం ఉపాధి కింద జిల్లాలో 2828 మంది లబ్ధిదారులకు సబ్సిడీ కింద 22 కోట్ల73 లక్షలు విడుదల చేశామని, 151 మంది దళితులకు దళిత బంధు కింద 10లక్షలు అందించామని, 212 మంది దళితులకు 26 కోట్ల ఖర్చు చేసి 491 ఎకరాల 17 గుంటల వ్యవసాయ భూమి పంపిణీ చేశామని తెలిపారు. కార్మిక శాఖ పరిధిలో 3025 మంది రైతులకు 16 కోట్ల 50 లక్షల పైగా నిధులను సంక్షేమ కార్యక్రమాల కింద అందించామన్నారు. జిల్లాలో 127 కోట్లతో కురుమ యాదవ సోదరులకు 6,772 గొర్రెల యూనిట్లు పంపిణీ చేశామని, రెండవ విడతలో 6043 లబ్ధిదారులకు గొర్రెల యూనిట్ల పంపిణీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 836 నీటి వంద్రులలో 7 కోట్ల 56 లక్షలతో చేపపిల్ల లను, 1.91 కోట్లతో రొయ్య పిల్లలను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. నేత కార్మికులకు గీత కార్మికులకు ప్రత్యేక బీమా పథకాన్ని అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దళితులకు గిరిజనులకు గీత కార్మికులకు ప్రభుత్వం అందించే వైన్ షాపులలో రిజర్వేషన్ కల్పించామని అన్నారు. జిల్లాలో 22.98 కోట్లతో 149 ప్రభుత్వ పాఠశాలలు మన ఊరు మనబడి కార్యక్రమం కింద తీర్చిదిద్దామని అన్నారు. జిల్లాలో వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు సాధించామని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి తో మారిన జిల్లా స్వరూపం మారిందన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీలను నూతనంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో సమీకృత నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, ఓపెన్ జిమ్ము ఏర్పాటు చేశామని, పారిశుధ్య నిర్వహణ కోసం స్వచ్ఛ ఆటో ట్రాలీల కొనుగోలు, నూతనంగా అభివద్ధి పనులు పూర్తి చేసామని తెలిపారు. జిల్లాలో అన్ని వర్గాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నామన్నారు. లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం, పంచాయతీరాజ్ శాఖ కింద రోడ్లు, వంతెనలు,నూతన భవనాలు తదితర పనులు చేపట్టామన్నారు. కాలేశ్వర దేవస్థానంలో ప్రత్యేకంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా 19 కోట్ల 30 లక్షల విలువచేసే పదిహేను అభివద్ధి పనులను పూర్తి చేశామన్నారు. ఇల్లాలో మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించామని, టేకుమట్ల మొగులపల్లి పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశామని అన్నారు. టీఎస్ ఐపాస్ పాలసీ కారణంగా జిల్లాలో 76.8 కోట్ల పెట్టుబడితో 141 పరిశ్రమలు ఏర్పాటు చేసి 1128 మంది యువతకు ఉపాధి అవకాశం కలిగించామని అన్నారు. టీ పె ఐడియా కింద 564 ఎస్సీ ఎస్టీ మైనారిటీ పారిశ్రామికవేత్తలకు 26 కోట్ల 49 లక్షల సబ్సిడీ విడుదల చేశామని తెలిపారు. ఇలా జిల్లా అన్నిరంగాల్లో దూసుకుపోతోందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఒగ్గుడోలు బోనాలు కళాకారులు చే చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జడ్పీ చైర్ పర్సన్ శ్రీ హర్షిని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, అదనపు కలెక్టర్ దివాకర అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ జెడ్పిటిసిలు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



ముందస్తు ఏర్పాట్లను తనిఖీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్, సూరారం గ్రామపంచాయతీలలో రైతు వేదిక ఆవరణలో రైతు దినోత్సవం నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లను శుక్రవారం ఎంపీడీవో రవీంద్రనాథ్ తనిఖీ చేశారు. మహదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీపతి బాపు, మండల పంచాయతీ అధికారి ప్రసాద్, ఉపాధి హామీ ఎపిఓ రమేష్, సూరారం గ్రామపంచాయతీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, సూరారం పంచాయతీ కార్యదర్శిలు అంజలి, సజన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
శనివారం 03 జూన్ 2023
2



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి : కలెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

జూన్ 2 నుండి 22 వరకు 21 రోజులపాటు నిర్వహించు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లాలో 21 రోజులు పాటు ప్రతిరోజు నిర్వహించు కార్యక్రమాలను ఐటీడీఏ పీవో అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్‌లు త్రిపాఠి, వైవి గణేష్, ఎస్పీ గౌస్ ఆలం, ఓస్డి అశోక్ కుమార్‌తో కలిసి సమావేశమై కలెక్టర్ మాట్లాడారు. గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు ప్రతి రోజూ నిర్వహించు కార్యక్రమాలను ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పకడ్బందీగా విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. నిర్లక్ష్యం కనబర్చిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జూన్ 3న రైతు దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 31రైతు వేదికల వద్ద క్లస్టర్ ల వారీగా కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈనెల 4 నుంచి 21 వరకు జరిగే కార్యక్రమ వివరాలు వెల్లడించారు. కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా సహకరించాలని కోరారు. డిఆర్‌ఓకే రమాదేవి , జెడ్పి సీఈవో ప్రసన్న రాణి వైద్యాధికారి అప్పయ్య, డీఏవో గౌడ్ హైదర్, డిసిఓ సర్దార్ సింగ్, డిఈఓ పానిని, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిపిఓ వెంకయ్య, డిసిఎస్ఓ అరవింద్ రెడ్డి, డిడబ్లుఓ ప్రేమలత, బిసి వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, సిపిఓ ప్రకాష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి రమణ, ములుగు తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులకు సేవ చేయడమే ఐటీడీఏ లక్ష్యం

ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ- ఏటూరునాగారం ఐటిడిఏ

గిరిజనుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ఐటీడీఏ కృషి చేస్తోందని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను పీఓ అంకిత్ ఎగురవేశారు. అనంతరం సమావేశపు గదిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 మేడారం జాతర సందర్భంగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు తేదీలను ప్రకటించారన్నారు. 21 శాఖలతో రూ. 15.60 కోట్ల శాశ్వత నిర్మాణలకు, రూ. 55.60 కోట్లతో మరమ్మతులు చేయించడం జరుగుతుందన్నారు. అలాగే విద్యాశాఖ ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజన విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించామన్నారు. 2023%––24లో 366 మంది గిరిజనులకు బెస్ట్ అవలెబుల్ స్కీం కింద ప్రైవేటు పాఠశాలల్లో చదివించేందుకు నిదులు ఐటీడీఏ ఖర్చు చేస్తోందన్నారు. వైద్య ఆరోగ్య జిల్లాలోని ఆస్పత్రుల్లో 8 టీంలు ఏర్పాటు చేసి గిరిజన గ్రామాల్లో సేవలు అందిస్తున్నట్లు పీఓ తెలిపారు. ఉచితంగా అంబులెన్సు, 174 గ్రామాల్లో 79 రోజుల పాటు 20 బందాలు 1.64 లక్షల మదికి కంటి పరీక్షలు చేయించామన్నారు. గర్భిణీలు,బాలింతలకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్స్ అందించామన్నారు. ఇంజనీరింగ్ ద్వారా బీటీ రోడ్లు, మరుగుదొడ్లు, ఇతర నిర్మాణం పనులు రూ. 316 కోట్ల పనులు చేయించామన్నారు. 117 అంగన్‌వాడీ కేంద్రాల నీతి అయోగ్ ద్వారా నిధులు కేటాయించామన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద 44 సబ్ సెంటర్లకు భవనాలు, ఇతర సదుపాయాలు కల్పించామన్నారు. ట్రైకార్ ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాకు 6761 యూనిట్లు ఈఎస్ఎస్ కింద మంజూరు కాగా రూ. 5.5 కోట్లతో నిధులు మంజూరు ఇచ్చి యూనిట్లు అప్పగిస్తున్నామన్నారు. శిక్షణ కింద 1343 మంది నిరుద్యోగ యువతకు పలు రకాల శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించామన్నారు. గిరిజన మత్స్యశాఖ పారిశ్రామిక సొసైటీలు ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చామన్నారు. ప్రభుత్వం ఉచితంగా 1.62 కోట్ల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ట్రైనింగ్స్ పీఈటీసీ ద్వారా 90 రోజుల పాటు ఆయా అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇచ్చామన్నారు. 500మంది రైతులతో 500 ఎకరాలలో ప్రకతి వ్యవసాయం చేయించామన్నారు. వరంగల్ నాచురల్ ఫార్మర్స్ అసోసియేషన్, వన సమాఖ్య, ఈకో ఫౌండేషన్ ఫర్ రీసెర్చ్ ద్వారా 165 ఎకరాలలో ఉచితంగా రైతులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. గిరి వికాసం కింద 3018మంది రైతులకు రూ. 8.54 కోట్లతో బోర్ వెల్ వేయించామన్నారు. గిరిజన సహాయ నిధి కింద 139 మందికి రూ. 33.63 కోట్ల నిధులు ఆపదలో ఉన్న గిరిజన కుటుంబాలకు అందించామన్నారు. అటవీ హక్కుల చట్టం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 17006 మందికి రైతులకు ఎకరానికి రూ. 5వేల చొప్పున లబ్ధి చేకూర్చుతుందన్నారు. పోడు భూము భూములకు 53 వేల 450 మందికి గాను 1.73 లక్షల ఎకరాలకు సర్వే చేశామని, దరఖాస్తులను పరిశీలించామన్నారు. జీసీసీ ద్వారా అటవీ ఉత్పత్తుల రూ. 85.72 లక్షల విలువ చేసే అటవీ ఉత్పత్తులను జీసీసీ ద్వారా సేకరించి గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూర్చామన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ రూ. 56.34 కోట్ల ఉత్పత్తులను సేకరించామన్నారు. పెట్రోల్ బంక్‌లు 14 ఏర్పాటు చేసి గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. ఏపీఓ వసంతరావు, డీడీ పోచం, ఏఓ దామోదరస్వామి, ఎస్ఓ రాజ్‌కుమార్, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, పీహెచ్‌ఓలు రమణ, భారతి, ఏఏఓ సంతోష్, మేనేజర్ శ్రీనివాస్, డీఎస్ ఓ లాల్, ఏసీఎంఓ రవీందర్, ఏఏసీఎంఓ వాగ్య, జీసీడీఓ సుగుణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావం

నవతెలంగాణ-కాటారం

కాటారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ కూడలిలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 70 ఏళ్ల తెలంగాణ ప్రజల కలలను సహకారం చేసిన ఘనత సోనియా గాంధీని కొనియాడారు. తెలంగాణ నూతన రాష్ట్రంగా ఏర్పడడానికి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియకు పునాదులు వేసి ఈ ప్రాంత ప్రజలను అగ్రస్థానంలో నిలిపిన మంథని ఎమ్మెల్యే దుద్దుల శ్రీధర్ బాబు అని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని అన్నారు. స్వరాష్ట్రం కోసం అమరులైన వారికి నివాళులర్పించారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహిళ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి మాజీ జెడ్పిటిసి ఆంగోత్ సుగుణ, ఎంపీటీసీలు రవీందర్ రావు, జాడి మహేశ్వరి,చిర్ల తిరుపతి రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రమేష్, రమేష్ రెడ్డి, లచ్చిరెడ్డి, ప్రభాకర్, రాజు, విక్రమ్, సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీకాంత్, నరేష్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ - కాటారం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బీజేపీ మండలశాఖ తరపున మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కొరకు నీళ్లు, నిధులు నియామకాల కొరకు పోరాడి సాధించిన తెలంగాణలో నీళ్లు లేవు నిధులు లేవు, నియామకాలు లేవు అని విమర్శించారు. మండల ఇన్‌చార్జి బండం వసంత రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు కూడా న్యాయం జరగలేదని అన్నారు. తెలంగాణ ద్రోహులను పార్టీలో చేర్చుకొని కెసిఆర్ కుటుంబం బాగుపడిందన్నారు.జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, చింతకాని ఎంపీటీసీ ఉడుముల విజయ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య ,మండల యూత్ అధ్యక్షుడు ముద్రకొల్ల సుధాకర్ ,మండల ఓబీసీ అధ్యక్షుడు జిల్లాల శ్రీశైలం, ఉడుముల వెంకట్ రెడ్డి, దోమల సమ్మయ్య, బొంతల రవి, తదితరులు పాల్గొన్నారు.

నల్ల మల్లారెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దూడపాక దుర్గయ్య కూతురు మాన్యశ్రీ వివాహానికి హైదరాబాద్ నల్ల మల్లారెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ పబ్బత్ రెడ్డి సంపత్ రెడ్డి రూ. 20 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ మేరకు శుక్రవారం కల్యాణ వేదికపై పోతర్ల మల్లికార్జున్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ బొల్లి బాబు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రత్నం రవి, మండల అధ్యక్షుడు ఒధాయకర్, ఆలూరు సుధాకర్, కరుణాకర్, అంబాల శ్రీనివాస్, గాజర్ల చింటూ తదితరులు పాల్గొన్నారు.



అట్టహాసంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ వేడుకలు మండల కేంద్రమైన తాడిచెర్లలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ దశాబ్ద ఉత్సవాల సందర్భంగా తెలంగాణ. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చినందుకు కృతజ్ఞతగా మండల కేంద్రమైన తాడిచెర్లలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, కాగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, సింగిల్ విండో చైర్మన్ ప్రకాష్ రావు, డైరెక్టర్లు ఇప్ప మొండయ్య,రమేష్ రెడ్డి,కిషన్ నాయక్,సర్పంచ్‌లు సత్యనారాయణ, రాజు నాయక్,ఇందారపు చంద్రయ్య,నాయకులు రాఘవ రెడ్డి, రామారావు, కేశారపు చెంద్రయ్య, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో సిఈ సిద్ధయ్య, ఎస్సై అభినవ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అరుంధతి. తాహసిల్దార్ సతీష్‌కుమార్, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, బీఆర్ఎస్ కార్యాలయంలో పొలుసాని లక్ష్మీ నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రేపాక రాజేందర్, బీజేపీ కార్యాలయంలో జిట్టబోయిన సాంబయ్య, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రాచకొండ భాస్కర్, సర్పంచులు నారగాని దేవేందర్‌గౌడ్, నడిపెల్లి మధుసూదన్ రావు, పొట్ల నగేష్, మామిడి రవి, రామంచ భద్రయ్య, ఎంపీపీ రజిత, ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్ గౌడ, మంద అశోక్ రెడ్డి, వైస్ ఎంపీపీ అశోక్, విద్యాశాఖ కార్యాలయంలో సురేందర్ ఎలక్ట్రిసిటీ కార్యాలయంలో ఏఈ వెంకటరమణ, ఏపీఎం ధర్మేంద్ర, ఏవో ఐలయ్య మైలారంలో దౌడు రమేష్, ఆర్ఎంపి మండలశాఖ అధ్యక్షుడు కూతురు రమణ జెండావిష్కరించారు.

కాటారం : కాటారం మండల కేంద్రంలోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జివాకర్ రెడ్డి, సింగిల్ విండో కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీటీసీలు తోట జనార్దన్, రవీందర్ రావు, జాడి మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

గోవిందరావుపేట : తెలంగాణ రాష్ట్ర పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు రాజకీయ విభాగాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సిహెచ్ కరుణాకర్ రావు, పీఏసీఎస్‌లో చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్ సుకుమార్ మరియు డాక్టర్ మధు లు పశు వైద్యశాల లో డాక్టర్ రాజశేఖర్ జెండా ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు.

చిట్యాల : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్‌మహమ్మద్ మాట్లాడారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ గణపతి, ఎంపీటీసీ వన్ కట్కూరి పద్మా నరేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పాండురాలస్వామి మన్యం శ్రీనివాసరావు, పెరుమాండ్ల రవి, చిలుముల రమణాచారి, గుర్రం తిరుపతి, చిట్యాల టౌన్ కార్యదర్శి మేడిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహాముత్తారం : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలలో భాగంగా మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరించారు. ఉపసర్పంచ్ దయ్యాల మీన, వార్డు సభ్యులు కొర్రల్ల సమ్మయ్య, గద్రేపల్లి శ్రీనివాస్, ఆకుదారి రాజయ్య, పుట్టపాక వీరస్వామి, పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ, సిఓఏ పెండ్యాల పుష్పలత, రైతు బంధు అధ్యక్షులు పేరాల జగపతిరావ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వేముల బాల క్రిష్ణ, యూత్ అధ్యక్షులు భూతం మ దూ కర్, ఆర్ఎంపి పెండ్యాల వైకంటం, జీపి సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సమ్మయ్య, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సుజాత సంజీవరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగరాణి, వివిధ గ్రామ పంచాయతీలో సర్పంచ్‌లు, అన్ని ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జండాను ఆవిష్కరించారు.

వెంకటాపూర్ : తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ పండకంటి మంజుల, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తాజుద్దీన్, మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ శ్రీనివాస్, వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మెడబోయిన అశోక్, పి ఎ సి ఎస్ లో చైర్మన్ కాసర్ల కుమారస్వామి, రైతు వేదిక లో మండల వ్యవసాయ శాఖ అధికారి కల్యాణి, పి. హెచ్. సి లో వైద్యాధికారి శ్రీకాంత్, తదితరులు జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ కిషోర్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ రాజకుమారి, రెవెన్యూ సిబ్బంది, ఎంపిడిఒ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఎంపీపీ బి రాణీబాయి రామారావు అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద తాత్కాలికంగా నిర్మించిన తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహాసిల్దార్ మాధవి, ఎంపిడిఓ రవీంద్రనాథ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బి. లక్ష్మారెడ్డి, మండల కో.ఆప్షన్ సభ్యులు మసూద్ అలీ, సర్పంచ్ శ్రీపతి బాపు, సీడీపీఓ రాదికారెడ్డి, ఎంపీఓ ప్రసాద్, ఏపీఓ రమేష్, ఏపీఎం రవీందర్, డీటీ కష్ణా, ఎన్‌వైసీ అధ్యక్షులు ప్రభాకర్, పాత్రికేయులు, ఐసీడీఎస్, ఐకేపీ, రెవెన్యూ, పంచాయితీరాజ్ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన దశాబ్ది సంబురాలు

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ రాణిబాయి ఆధ్వర్యంలో తాత్కాలికంగా నిర్మించిన అమరవీరుల స్థూపానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ శ్రీపతి బాపు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఉమాదేవి,వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా కార్యాలయాల అధికారుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపిడిఓ రవీంద్రనాథ్, కాళేశ్వరం దేవస్థానం ఛైర్మెన్ లింగంపల్లి శ్రీనివాసరావు, కాటారం మార్కెట్ కమిటీ చైర్ ఫర్సన్ పెండ్యాల మమత-మనోహర్,ఎంపీపీ బి రాణి బాయి,వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డిరైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బంధం లక్ష్మ రెడ్డి,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మసూద్ అలీ, కాళేశ్వరం దేవస్థానం మాజీ ఛైర్మెన్ పోత వెంకటస్వామి, వార్డు సభ్యులు ఉస్మాన్ ఖాన్,పంచాయతీ పారిశుధ్య స్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్,కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్లు కుంభం పద్మ,కలికోట దేవేందర్,భారాస మహిళా నేతలు కేదారి గీత, ఓడేటి స్వప్న,నాయకులు శ్రీహరి, అన్కురి ప్రభాకర్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

మాహదేవపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కెసిఆర్ నాయకత్వంలో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాల పల్లి జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ నాయకత్వంలో మహదేవపూర్ మండలం అభివద్ధి చెందిందన్నారు. ఎంపీపీ బి రాణి బాయి రామారావు, సర్పంచ్ శ్రీపతి బాపు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత మనోహర్, పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం మంథని నియోజక వర్గం ఇంఛార్జి కేదారి గీత, మహిళ మండల అధ్యక్షులు ఒడెటి స్వప్న, మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, చకినరపు చందు, పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఆలిమ్ ఖాన్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు జక్కయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కురతోట రాకేష్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్లు కుంభం పద్మ, కలికోట దేవేందర్, మండల కో ఆప్షన్ సభ్యులు మసుదు అలి, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్ పోత వెంకటస్వామి స్వామి, పార్టీ మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి దబ్బెట రవీందర్, పట్టణ యూత్ అధ్యక్షులు రేవెళ్ళి రాజశేఖర్, సీనియర్ నాయకులు పెండ్యాల మనోహర్, తడకల రమేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన చల్ల తిరుపతి రెడ్డి

మాహదేవపూర్ మండల కేంద్రంలోనీ పీఏసీఎస్ ఆవరణలో చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీపీ బి రాణి బాయి రామారావు గారు, గ్రామ సర్పంచ్ శ్రీపతి బాపు, జెడ్పీటీసీ గుడాల అరుణ, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, పార్టీ నియోజక వర్గం యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, సీఈఓ రాజ బాపు,బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు లింగాల రామయ్య, చకినరపు చందు, తదితరులు పాల్గొన్నారు. అలాగే పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజ్ కుమార్, ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌లు, ఆస్పత్రిలో డాక్టర్ చంద్రశేఖర్, ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎంలు అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, కాలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు పాల్గొని తెలంగాణదశాబ్ది ఉత్సవాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు.





















ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

జిల్లా పోలిస్ కార్యాలయంలో

నవ తెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ ఆవిర్భావం, తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను, పురస్కరించుకొని జిల్లా పోలిస్ కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ జె సురేందర్ రెడ్డి జాతీయ జండా ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలిస్ అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ స్నేహపూర్వక పోలీసింగ్ తో ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తునామని అన్నారు. పోలిస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో పాటు, వీధుల పట్ల అంకిత భావంతో, మరింత బాధ్యతతో పని చేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిచి, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. అదనపు ఎస్పి (అడ్మిన్) వి. శ్రీనివాసులు, అదనపు ఎస్పీ (ఏఆర్) వి శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి ఏ రాములు, డిఎస్పి కిషోర్‌కుమార్, ఏఓ అయూబ్‌ఖాన్, సీఐలు, ఎస్సైలు, డిపిఓ సిబ్బంది, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో....



జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. భూపాలపల్లి మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణి జాతీయ జెండా ఆవిష్కరించారు. వైస్ చైర్ పర్సన్ కొత్త హరిబాబు, గ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, మున్సిపల్ కమిష్నర్ అనిల్ కుమార్, కౌన్సిలర్లు నూనె రాజు ,ఆకుదారి మమత రాజమల్లు ,మంగలపెల్లి తిరుపతి, సజ్జెనపు స్వామి ,పానుగంటి హారికశ్రీనివాస్ ,ముంజంపల్లి మురళీధర్ ,మేకల రజితమల్లేష్ ,ఎడ్ల మౌనికశ్రీనివాస్ ,బద్ధి సమ్మయ్య ,కో అప్షన్ మెంబర్స్ దొంగల ఐలయ్య , నెరవేట్ల కమల,ఏఈ రాజారాణి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో...

నవతెలంగాణ- కోల్ బెల్ట్



జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సింగరేణి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీఎం బళ్ళారి శ్రీనివాసరావు హాజరై మొదటగా తెలంగాణ తల్లి విగ్రహానికి, అమర వీరుల స్థూపానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం జీఎం శ్రీని వాసరావు పచ్చ జెండా ఊపి తెలంగాణ రన్‌ను ప్రారంభించారు. రన్ కొనసాగింపుగా అంబేద్కర్, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సింగరేణి ఉద్యోగులు, కళాకారులతో ధూం..ధాం, నృత్యాలతో జీఎం కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం జియం జాతీయ పతాకావిష్కరణ గావించారు. సంస్థ సీఎండి ఎన్. శ్రీధర్ ఆదేశాల మేరకు ఈనెల 5న నిర్వహించే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఎస్ఓటు జీఎం వెంకటయ్య, ఏజీఎంలు రామలింగం, జ్యోతి, ఏజెంట్లు ఎన్వి రావు, వెంకట్రాంరెడ్డి, డీజీఎం(క్వాలిటీ) కవీంద్ర, ఏఎస్ఓ జిఎల్ ప్రసాద్, ఏరియా అధికార ప్రతినిధి తుకారం, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, ఐటి మేనేజర్ రజిని, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, యూనియన్ నాయకులు బడితల సమ్మయ్య టీబిజీకేఎస్, మోట పలుకుల రమేష్ ఏఐటీయూసీ, తోగరి శ్రీనివాస్ సిఐటియు, లక్ష్మణ్ బిఎంఎస్, కమ్యూనికేషన్ సెల్ విభాగ అధికారి శ్యాం ప్రసాద్, ఎంవిటిసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి మండలవ్యాప్తంగా...

నవతెలంగాణ- తాడ్వాయి



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మండల కేంద్రంలో ఎంపీపీ గొంది వాణిశ్రీ జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, అన్ని గ్రామ పంచాయతీలలో, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొంది వాణిశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం రైతులకు అన్ని సామాజిక వర్గాలకు అండగా నిలిచిందన్నారు. నేటి నుండి 22వ తారీకు వరకు 21 రోజులు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. తహసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, కో ఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, వివిధ శాఖల ఉద్యోగులు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం దేవస్థానం ప్రాంగణంలో....

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాళేశ్వరం దేవస్థానం ఆవరణలో రాష్ట్ర అవిర్భవా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ జెండాను కాళేశ్వరం దేవబస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో అభివృద్ధికి నోచుకోని దేవాల యాలను అభివృద్ధి చేసస్తూ కోట్ల రూపాయల నిధులు ముఖ్యమంత్రి కెసిఆర్ కేటాయించారని అన్నారు. రూ.25 కోట్లతో దేవస్థానంకు అభివృద్ధి చేపించిన పుట్ట మధుకర్, బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. అర్చకులకు గౌరవ వేతనం ఇస్తు వారి అభ్యున్నతికి కృషి చేసిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. ఆలయ ఈఓ మహేష్, గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రేవెల్లీ మమత నాగరాజు, డైరెక్టర్లు కలికోట దేవేందర్, కుంభం పద్మ, బి ఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఆలిమ్ ఖాన్, అర్చకులు నాగేష్ శర్మ , సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, రేవెల్లీ నాగరాజు దేవస్థానం సిబ్బంది, నాయకులు ఉన్నారు.

పేదింటి యువతి వివాహానికి రూ.10వేల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-ఆత్మకూర్(గీసుగొండ)

గీసుకొండ మండలంలోని ఊకల్ హవేళి గ్రామంలో మేడ సుకన్య అనే పేదింటి అమ్మాయి పెళ్లికి,స్థానిక సర్పంచ్ మొగసాని నాగదేవత సంపత్ రూ10వేల ఆర్థిక సహాయం అందజేశారు. పెళ్లికూతురు తండ్రిమరణించగా, తల్లి పోషమ్మ తన కూతురుపెళ్లి జరిపించడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ దం పతులు పేదింటి అమ్మాయి వివాహానికి ఆర్థికసహాయం అందజే సి వారి గొప్ప మనసును చాటుకున్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
శనివారం 3 జూన్ 2023

ఈనెల 4న పూర్తిస్థాయి ట్రస్మా ఎన్నికలు



నవతెలంగాణ-సంగెం

జిల్లా కేంద్రంలోని ఎల్బీనగర్ లర్నర్స్‌ల్యాండ్ హైస్కూల్లో ఈనెల 4న తెలంగాణ రికగ్నైజ్డ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎన్నికలు జరుగుతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం10 గంటలకు ఎన్నికలు జిల్లా అధ్యక్షుడి అధ్యక్షతన జరుగుతాయని పేర్కొన్నారు. గతంలో జరిగిన ట్రస్మా ఎన్నికల్లో మిగిలిన జిల్లా కమిటీ ఎన్నికల్లో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, మిగిలిన అన్ని విభాగాల కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుంద న్నారు.ఎన్నికల కమిటీ కన్వీనర్ కంది గోపాల్ రెడ్డి, మోతె సమ్మిరెడ్డి, భూపాల్ రావు, రమేష్ రావు, కాసం చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో జరుగుతాయని ఆయన తెలిపారు.సభ్యులందరూ సకాలంలో హాజరై ఎన్నికలను దిగ్విజయం చేయాలని ఆయన కోరారు.

శాల చెరువును పరిశీలించిన కేంద్ర బృందం



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని రామకృష్ణాపూర్‌లో అమత్ సరోవర్ కింద శాల చెరువును కేంద్ర ప్రభుత్వ అధికారి, ఎన్ఆర్ఇజీఎస్ డైరెక్టర్ రాఘవేంద్ర ప్రతాప్ సింగ్ పరిశీలించారు. ఈ చెరువుపని వల్ల ఉపయోగాల గురించి గ్రామస్తులు అలాగే రైతులతో కలిసి మాట్లాడారు. అనంతరం ఎంజి ఎన్అర్ ఈజీఎస్ రికార్డులను పరిశీలించి ఎస్ఆర్ఎస్పి ఏఈ రంజిత్‌ను చెరువు వివరాలు అడిగారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ ఏ.శ్రీనివాస్ కుమార్, రాష్ట్ర క్యూసీ టీం నాగభూషణం, ఏపీడి డిఆర్‌డిఏ రవికుమార్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీఓ అఫ్జల్, ఏపీవో, ఈసి, టిఏ లు, పీఎస్, సర్పంచ్ పెండ్లి రాజు గ్రామస్తులు తదితరులు

తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి

సీపీఐ మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య

నవతెలంగాణ-హనుమకొండ

ఎన్నో ఆకాంక్షలతో పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నప్పటికీ నేటికి తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి, మాజీఎమ్మెల్యే పోతరాజు సారయ్య అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య మాట్లాడుతూ విద్యవైద్యం తెలంగాణరాష్ట్రంలో వ్యాపారంగా మారిపోయాయని, చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించబడలేదని అన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అన్నివర్గాల ప్రజలు ఉద్యమించారని, తెలంగాణ కోసం పోరాడిన పార్టీలకు, వ్యక్తులకు స్వరాష్ట్రంలో తగిన గౌరవం లేకుండా పోయిందని అన్నారు. తెలంగాణ పోరాట యోధులను స్వాతంత్ర్య సమర యోధులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర నాయకులు ఆదరి శ్రీనివాస్, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, రాసమల్ల దీనా, మాలోతు శంకర్, కొట్టెపాక రవి, బొట్టు బిక్షపతి, మనోహర్, దేవా, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-ధర్మసాగర్

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో నేషనల్ హైవే 163 జరిగింది. స్థానిక సీఐ ఒంటేరు రమేష్ తెలిపిన వివరాల ప్రకారం రాంపూర్ శివారులో శుక్రవారం ఉదయం వాకింగ్ వెళ్తున్న గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి ధర్మసాగర్ పోలీసులు చేరుకున్నారు. మృతుని ఒంటిపై తెలుపురంగు చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. వయస్సు 60 సంవత్సరాలు ఉంటుందని, ముఖంగుర్తు పట్టలేనంతగా ఛిద్రమైందని తెలిపారు. రాంపూర్ విఆర్ఏ రాజకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం తరలించి మార్చురీలో భద్రపరిచామని,ఇట్టి వ్యక్తిని గుర్తించినచో పీఎస్ ధర్మసాగర్ సెల్:8712685010, 8712685010 ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు.

క్రాఫ్ట్ బజార్ ఎగ్జిబిషన్‌లో నాణ్యమైన వస్తువులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నాణ్యమైన వస్తువులు, దుస్తులను అందరికీ అందుబాటుధరలో అందిస్తున్నామని క్రాఫ్ట్ బజార్ ఎగ్జిబిషన్ మేనేజర్ శ్యామ్ తెలిపారు. హస్తకళలను ప్రోత్సహించడంలో భాగంగా హస్త కళాకారులు తయారు చేసిన వస్తువులను, దుస్తులను క్రాఫ్ట్ బజార్ ద్వారా నేరుగా వినియోగదారులకు అందిస్తున్నామని ఆయన తెలిపారు. హనుమకొండ బాలసముద్రం గ్రౌండ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ బజార్ 2023 ఎగ్జిబిషన్ కు మావద్ద ముఖ్యంగా చేనేత వారు తయారుచేసిన చేసిన బెడ్ షీట్స్, షర్ట్స్ టీషర్ట్స్, పాయింట్స్, బ్యాంగిల్స్, డ్రై ఫ్రూట్స్, సోఫా సెట్స్, డబల్ కాట్ బల్లాలు, సారీస్, ఇంకా ఎన్నో రకాల అటువంటి మా ఎగ్జిబిషన్లో ప్రజల నుండి మంచిస్పందన వస్తుందని ఎగ్జిబిషన్ మేనేజర్ శ్యామ్ అన్నారు. హస్త కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా రెండు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల్లో ఎగ్జిబిషన్ నిర్వాహకులు అతీన్ కుమార్ జైస్వల్ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించామని తెలిపారు. హస్త కళాకారులచే తయారు చేయబడిన నాణ్యమైన వస్తువులను అతి తక్కువ ధరలో అందిస్తున్నామని వినియోగదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పీఏసీఎస్ డైరెక్టర్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని సీతంపేటకు చెందిన పీఏసీఎస్ డైరెక్టర్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మేకల భగవాన్‌రెడ్డి, నాగారం ఎంపీటీసీ గౌరు సుమతి తండ్రి గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి విషయం తెలిసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపి మనోధైర్యం చెప్పారు. ముందుగా మృతుడు లింగారెడ్డి పార్థివదేహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నారు. మండలంలోని మల్లారెడ్డిపల్లికి చెందిన తొగరు సదానందం, కేతపాక దుర్గయ్య, వెక్కిలి ఉప్పలయ్య, పాలకుర్తి మొగిలి, కౌలగోని సాయిరాం, సిద్దాపూర్ గ్రామానికి చెందిన దూలం దేవరాజ్, ముస్కు పెంటులు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట ఎంపిపి కేతపాక సునీత, జడ్పీటీసీ రేనుకుంట్ల సునీత, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి, మల్లారెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ జక్కు రమేష్, రైతు బంధు సమితి మండల కో-ఆర్డినటర్ అంచూరి విజయ్, మండల పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్, సర్పంచులు శరత్, ధనలక్ష్మి కిరణ్, భగత్, స్థానిక ఎంపీటీసీలు బండారి రజిత చేరాలు, మదన్, సమ్మయ్య పరమేష్, చిన్ని, తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-సంగెం

మండలంలోని మొండ్రాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా 9.7 గ్రేడింగ్ పాయింట్లు సాధించిన బండెల శ్రీనిక, 9.3 జీపితో రెండో స్థానంలో నిలిచిన రిషితలను ఉపాధ్యాయ బృందం,గ్రామప్రజా ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఎల్గూరు రంగంపేట గ్రామానికి చెందిన బండెల రమేష్ బాబు కూతురైన శ్రీనిక తన ఊరు నుండి మొండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేయడానికి ప్రతిరోజు సైకిల్‌పై క్రమం తప్పక పాఠశాలకు హాజరయ్యేది. హెచ్ఎం కె.విజయ, ఎస్ఎంసి చైర్మన్ మడత కేశవులు మాట్లాడుతూ పాఠశాలఖ్యాతిని పెంపొందించారని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడ కుమారస్వామి,ఎంపీటీసీ కొనకటి రాణిమొగిలి, కక్కర్ల వీరస్వామి, కర్దూరి సంపత్, ప్రతాప్, ఉపాధ్యాయ బందం తదితరులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లాలోఉన్న 55 వ్యవసాయ క్లస్టర్ల పరిధిలోని రైతు వేదికలలో జూన్ 3న శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను సూచించారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 3న నిర్వహించే రైతు దినోత్సవ వేడుకలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులకు ఆదేశాలుజారీచేశారు. జిల్లాలో ఉన్న 55రైతు వేదికలను శుభ్రం చేసి, ల్యాండ్‌లెవెలింగ్ , ఫ్లెక్సీల ఏర్పాటు, టెంట్లు ఏర్పాటు, పూల డెకరేషన్ లైట్‌లతో అలంకరణ మొదలైన పనులు పూర్తి చేసి శనివారం రైతు దినోత్సవంకు సన్నద్ధం కావాలన్నారు. శనివారం ఉదయం గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో రైతులురైతు వేదికల వద్దకు బతుకమ్మ, బోనాలతో, డప్పు చప్పులతో ఊరేగింపుగా రావాలని, ప్రతిగ్రామం నుంచి పెద్దసంఖ్యలో రైతులు పాల్గొనాలని, గ్రామాలలో రైతుల ఊరేగింపు వీడియోలు తీయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా ప్రతి రైతుకు వేదిక వద్ద ఏర్పాటు చేసిన భోజనం ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రైతులందరికీ నాణ్యతతో కూడిన భోజనం అందించాలని, భోజనాలు వడ్డించే సమయంలో అవసరమైన మేర కౌంటర్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రైతు వేదికల్లో ప్రత్యేక తెలంగాణరాష్ట్రంలో 9ఏళ్లపాటు వ్యవసాయ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, రైతులకు అందించిన సహకారం వివరించాలని కలెక్టర్ తెలిపారు. రైతువేదికల వద్ద మంచినీటికి, టాయిలెట్లకు, నీడ ఏర్పాట్లకు, ప్రాథమిక వైద్యఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రతి అంశంలో అలసత్వం లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో, అదనపు కలెక్టర్ సంధ్య రాణి,డీఆర్‌వో వాసుచంద్ర,డీఆర్‌డిఏ పిడి శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం గుడిసెలు తొలగించి బీఆర్ఎస్ జెండాలు నాటడమే దశాబ్ది ఉత్సవ కానుకా ?



నవతెలంగాణ-మట్టెవాడ

స్వరాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండకూడదన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎం పేదలకు పంచిన భూముల్లో గుడిసెలను తొలగించి టిఆర్ఎస్ జెండాలు పెట్టించడం పేదలకు దశాబ్ది ఉత్సవాల కానుకనా అని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల, ఖిలా వరంగల్ శివనగర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్నీ ప్రశ్నించారు.జూన్2 రాష్ట్రదశాబ్ది వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో సీపీఎం పార్టీ 321సరేవే నెంబర్‌లో 250గుడిసెలు వేయగా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు సీపీఎం పార్టీ గుడిసెవాసులపై బీఆర్ఎస్ కార్య కర్తలను ఎగదోసి దాడి చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం మాజీ ఏరియా కార్యదర్శి సారంగపాణి అధ్యక్షతన కమిటీ సమావేశం ఏసీ రెడ్డి నగర్ ఆఫీస్‌లో శుక్రవారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ సీపీఎం ఇళ్ళు లేని నిరుపేదలకు 58జీఓ ప్రకారం 120 గజాల స్థలం, రూ.3 లక్షలు ఇస్తామంటూ ఒక ఉన్నత లక్ష్యంతో ముందుకు వచ్చి న సీఎం లక్ష్యాన్ని నీరు గా ర్చేలా తూ ర్పు నియోజకవ ర్గం ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకత్వం వ్యవ హరిస్తున్నారన్నారు. కామ్రేడ్ రామసురేందర్ ఆశయాలకు అనుగుణంగా సర్వే నెంబర్ 321లోపేదలకు గుడిసెలను వేస్తే వాటిని ప్రాంతీయతత్వంతో రెచ్చగొట్టి ఖిలా వరంగల్ పెదలగుడిసెలను కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ ఘటనపై బిఆర్ఎస్‌పై నాయకత్వం అరుహులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసిపట్టాలుఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో ఏరియా కార్య దర్శి పి.మహేందర్ కమిటీ సభ్యులు దుర్గయ్య , వేణు, అనిల్, ఉదయ్, టి.వేణు, పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఊరివాడల్లో, కార్యాలయాల ఎదుట ఘనంగా నిర్వహించారు. క్యాంప్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగరవేశారు. అక్కడి నుంచి తెలంగాణ అమరవీరుల స్థూపంవద్ద అమరవీరులకు నివాళులర్పించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో సాగిన తెలంగాణ ఉద్యమ ఫలితంగా ప్రత్యేక రాష్ట్ర సాధించుకున్నామన్నారు. అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఉద్యమనేత రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా తొమ్మిదేళ్లలో అద్భుతమైన ప్రగతి సాధ్యపడిందన్నారు. అదే స్ఫూర్తితో నియోజకవర్గాన్ని అభివృద్ధిచేయడంలో ముందు వరుసలో తీసుకెళ్తున్నామని తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలు పాలుపంచుకొని ఆశీస్సులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీ, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, మునిగాల వెంకట్‌రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, దార్ల రమాదేవి, కౌన్సిలర్‌లు జుర్రు రాజు, ఎండీ.పాషా, కోఆప్షన్ సభ్యులు కొంకిసజ్జాన్‌సాగర్, గోనె యువ రాజు పాల్గొన్నారు.

నేటి రైతు దినోత్సవాన్ని జయప్రదం చేయండి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో రెండోరోజు నిర్వహించనున్న రైతు దినోత్సవ పండుగను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. ఉదయం 9 గంటలకు ఊరూరా ఎండ్లబండ్లు, డప్పు చప్పుళ్లతో చేపట్టనున్న ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. రైతువేదికల వద్ద నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతారని చెప్పారు. రైతులకు లబ్ధిచేకూర్చిన కార్యక్రమాలను ఈ దశాబ్దిఉత్సవాల ద్వారా ప్రజల్లో తీసుకెళ్లడానికి ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ చైర్మన్‌లు, రైతు సమన్వయ సమితిబాధ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, శ్రేణులు ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో రూ.120 కోట్లు దుర్వినియోగం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరుతో 20 రోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తూ రూ.120 కోట్ల ప్రజాధనాన్ని తెలంగాణ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని టీపీసీసీ తసభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గండ్ర సత్యనారాయణరావు విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీజెండానుఎగరవేశారు. ఈ సందర్భంగా జీఎస్ఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 1975లో 350 మంది అమరులైనారని, తర్వాత జరిగిన ఉద్యమంలో 1200 మంది విద్యార్థులు, ఉద్యమకారులు ఆత్మ బలిదానాలు చేసుకోవడంతో స్పందించిన సోనియాగాంధీ కాంగ్రెస్ నష్టపోయిన పర్వాలేదని తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ తెలంగాణ వ్యతిరేకులకు మంత్రివర్గంలో స్థానం కల్పించారని మండిపడ్డారు.

తొమ్మిదేళ్ల తెలంగాణ ప్రభుత్వంలో ఎనిమిది వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, రైతులు పండించిన వరిధాన్యం, మక్కలు లారీల కొరతతో ఎగుమతి కాక వర్షాలకు ధాన్యం తడిసి ముద్దయి ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం రైతాంగాన్ని పట్టించు కోకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి రాగానే తెలం గాణ కోసం అమరులైన కుటుంబాలలో ప్రతి ఒక్క రికి ఉద్యోగ అవకాశాలు, తల్లిదండ్రులకు నెలకు 25 వేల పింఛను, ఉద్యమకారులపై కేసుల ఎత్తివేత, నిరుద్యోగులకు నెలకు రూ.4000 నిరుద్యోగ భృతి, ఉద్యమకారులను గుర్తించి తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తింపు, పంటలకు గిట్టుబాటు ధర, ధరణి పోర్టల్ రద్దు, రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ డిక్లరేషన్ చేశారన్నారు. డిసెంబర్‌లో జరిగే ఎన్నికలలో అధికారం చేపట్టడాని కి ప్రభుత్వం పని చేస్తుంది తప్ప, ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేదని అన్నారు.

అవతరణ ఉత్సవాలను పురస్కరించుకొని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామగ్రామాన సోనియా గాంధీ చిత్రపటాలకుపాలాభిషేకాలు చేయడమే కాక, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ గురించి ప్రచారం, సీఎం కేసీఆర్ చేసిన అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరిస్తూ కార్యకర్తలు 20 రోజుల పాటు పనిచేస్తారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, చింతల రవిపాల్, మార్కండేయ, నాగరాజు, రాజు, కట్టయ్య, రమేష్, శ్రీనివాస్,రఫీ, ప్రపంచరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గురువులు చూపిన మార్గంలో నడవాలి : ఐపీఎస్ రుత్విక్



నవతెలంగాణ-హన్మకొండ

ప్రతీ ఒక్కరు గురువు చెప్పిన మాటలు వింటే ఉన్నత స్థాయి చేరుకుంటారని ఐపీఎస్ ఆఫీసర్ రిత్విక్ అన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకల సందర్భంగా శుక్రవారం శ్రీనివాస్ గురుకుల్ పాఠశాలలో పతాకావిష్కరణకు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐపీఎస్ కె.సాయిరిత్విక్ శ్రీనివాస్ గురుకుల పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యనిభ్యసించి, యూపీఎస్సీ-2022 లో జాతీయ స్థాయి లో 558 ర్యాంక్ తో ఐపీఎస్ సాధించినందుకుగాను విద్యాబుద్ధులు నేర్పిన ప్రముఖ గణిత గురువులు చిదురాల ఇందిర, శ్రీనివాస్, చంద్రుడు, విజయ్, సుందర్ సింగ్, మక్బూల్, శ్రీనివాసాచార్యులు, నాగేందర్ విద్యార్థిని ఘనంగా అభినందించి ఆశీర్వదించారు. అనంతరం సాయి రిత్విక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్ననాటి నుండే దిశా నిర్దేశాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ప్రయత్నిస్తే తప్పకుండా అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని తెలిపారు. దానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల ప్రోద్భలం ఎంతో తోడ్పడతాయని తెలిపారు.

శ్రీనివాస్ గురుకుల్ పాఠశాలలో 8,9,10 తరగతుల్లో నేర్చుకున్న పాఠ్యాంశాలు సివిల్స్ ప్రిపరేషన్‌లో ఎంతో ఉపయోగ పడ్డాయని, ఉపాధ్యాయులు చెప్పే ప్రతీఅంశాన్ని జాగ్రత్తగా వినాలని, పాఠశాల స్థాయి నుండి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకుఠిత దీక్షతో సన్నద్ధమైతే సులువుగా సివిల్స్ సాధించ వచ్చు అని విద్యార్థులకు సివిల్స్‌పైన అవగాహన కల్పించారు. సాయి రుత్విక్ తో పాటు అతని మిత్రులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని గురువులతో ఉన్న అనుబంధాన్ని మిత్రులతో ఉన్న గత స్మృతులను నెమరువేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం చిదురాల సోమరత్నం , యుగంధర్, వినయ్,ఉదయ్, విజయ్, అనిల్, రాజేష్, విద్యార్థులు పాల్గొని ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

అగ్నిప్రమాదంలో తాటివనం దగ్ధం



నవతెలంగాణ-నడికుడ

మండలంలోని రాయపర్తిలో శుక్రవారం అగ్ని ప్ర మాదం సంభవించి తాటి వనం పూర్తిగా కాలిపోయింది. దానితో పాటు మూడున్నర కిలో మీటర్ల దూరం మంటలు చెలరేగి రైతుల పంటపొలాల దగ్గర ఉన్న బోరు మోటర్లు, పై పులు, రైతులు పశువుల కోసం నిల్వ ఉంచిన దాన కూడా పూర్తిగా అగ్నికి దగ్ధం అయింది.

గ్రామస్తుల సమాచారం ప్రకారం రాయపర్తి గ్రామంలో చెరువులో చాపలు పట్టుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు సిగరెట్ తాగికింద పడేయంతో మం టలు వ్యాపించినట్లు సమాచారం. తాటివనం పూర్తిగా కాలిపోవడంతో తమ జీవ నోపాధిని కోల్పోయామని గౌడ కులస్తులు ఆవేదన వ్య క్తం చేశారు.

ఎంసీపీఐయూ ప్లీనరీని జయప్రదం చేయండి



నవతెలంగాణ-హన్మకొండ

నర్సంపేటలో ఈనెల 4,5,6 తేదీల్లో నిర్వహించే ఎంసీపీఐయూ రాష్ట్రస్థాయి స మావేశాలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి పిలు పునిచ్చారు. శుక్రవారం ఏకశిలా పార్క్‌లో ఎంసీపీఐయు జిల్లా కమిటీ పార్టీ ఆధ్వర్యంలో ప్లీనరీకి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి ,పార్టీ సభ్య లు యాకమ్మ ,హిందూ కళ్యాణి, రామ్ మోహన్, రాధిక, మణిమాల, సరళ, కాజ పాషా, సరిత,రాణి,అశ్విని,అఖిల, నందిని, వైష్ణవి, స్వరూపలు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..రైతువేదిక పరిశీలన



నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన తెలంగాణ ఆవి ర్భావ దినోత్సవ వేడుకల్లో రైతు స దస్సు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సి క్తాపట్నాయక్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శుక్రవారం మం డల కేంద్రంలోని రైతు వేదికల్లో శనివారం నిర్వహించే రైతు సదస్సు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులకు పలు సూచనలను సలహాలను ఇచ్చారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైబోవంగ నిర్వహించాలని నిర్లక్ష్యం చేయవద్దని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఉత్సవాలలో ఎలాంటి ఇ బ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. కలెక్టర్ తో పాటు తహసీల్దార్ సురేష్ కుమార్,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ అధికారి యాదగిరి,ఏంపిఓ చేతన్ కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండలంలోని రైతు వేదిక, ఊరుగొండ లోని రైతు వేదికను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం జరుగు రైతు దినోత్సవ వేడుకలు సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాము, ఎమ్మార్వో రియాజుద్దీన్, ఆర్ఐ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ఎంపీపీ జాకీఆలీ, ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

త్యాగం కాంగ్రెస్‌ది..బోగాలు కేసీఆర్ కుటుంబానిది

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



నవతెలంగాణ-ఆత్మకూర్(గీసుగొండ)

ప్రత్యేక రాష్ట్ర 60 ఏళ్ళ సాకారాన్ని కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఉక్కు సంకల్పంతోనే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కెసిఆర్ ఒక్క కుటుంబం మాత్రమే రాజభోగాలు అనుభవిస్తున్నారని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆరోపించారు. శుక్రవారం పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొనాయిమాకుల రాజీవ్‌గాంధీ విగ్రహంవద్ద తెలంగాణఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు ముఖ్యఅతిథిగా స్వర్ణ హాజరై తెలంగాణ, సోనియాగాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి పండ్లు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య, పరకాల ఇన్చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి, వర్ధన్నపేట ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్, ఎంపీటీసీలు మణిగోపాల్,కాగిత బిక్షపతి,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారపు స్వామి, ప్రధాన కార్యదర్శి కుసం రమేష్, అప్పని కరుణాకర్, వెంకటేష్, దౌడు ప్రవీణ్, చాడ కొమురారెడ్డి, వజ్రరాజు, దుపాకి సంతోష్, ఎల్లగొండ ప్రవీణ్, పిసలరాజు, దూల వెంకన్న, నరసింహా, సీనియర్ నాయకులు చౌలా నాయక్,జన్ను రమేష్, సాయిలి ప్రభాకర్, సిరీస్ రాజు, పీసలా రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించాలి : సీపీఐ



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతిఒక్కరికీ అందించాలని మేకలరవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శివనగర్ లోని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంసిద్ధించి పదేళ్లు పూర్తి అవుతున్నా పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇంకా అందలేదని అన్నారు. నీళ్ళు, నిధులు, నియమాకాలు పక్క దారిన పడుతున్నాయని నిరుద్యోగులు రోడ్లపైతిరుగుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి షేక్ భాషుమియా,జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, సంఘి ఎలేందర్, గుండె బద్రి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శరత్, జిల్లా నాయకులు జన్ను రవి ,తాళ్లపల్లి రాహేలా, జన్ను రాజు, రాజేందర్, ఎండి.యాకూబ్, లలిత, ఆరోగ్యం, శంకరయ్య, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

రైతులను పట్టించుకునే నాథుడే లేడా



నవతెలంగాణ-నెక్కొండ

చంద్రుగొండ ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రంలో తడిసిన వరి ధాన్యంతో అనేక ఇబ్బంది లు పడుతున్న రైతులు తమను ఎవరు పట్టించుకోవడం లేదని చెప్పడంతో బీజేపీ ప్రతినిధుల బృందం గటిక అజయ్‌కుమార్ నాయకత్వంలో చంద్రుగొండ ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడు తూ కొనుగోలు కేం ద్రం ప్రారంభమైనప్పటినుండి కేవలం ఒక్కలారీ మాత్రమే వెళ్లిందని తమని ఏ అధికారి, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ రైతుల సమక్షంలో డీఎస్ఓ గౌరీశంకర్, డిటిసిఎస్ వినోద్‌తోమాట్లాడి సమస్య తీవ్రతను వివరించగా స్పందిం చిన అధికారులు వెంటనే సమన్వయం చేసుకొని ధాన్యాన్ని మండలంలోని అజ్మీర మంగ్యా నాయక్ తండ (గొట్లకొండ) రైసుమిల్లుకు ధాన్యాన్ని తీసుకు వెళ్ళే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీనాయకులు అంబాల రాంగోపాల్, సొంటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, పులిప్రసాద్, కాసుమల్లికార్జున్ రెడ్డి, రాజు, దయ్యాల వెంకన్న, సతీష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ సంబరాలకు అధికార పార్టీ సర్పంచ్ దూరం

నవతెలంగాణ-ఆత్మకూర్

రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ జాతీయ జెండా ఎగురవేసి అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలో అధికార పార్టీ సర్పంచ్ బీరం శ్రీలత రామకృష్ణారెడ్డి కార్యక్రమానికి హాజరు కాకుండా ఉండి కనీసం జెండా ఎగురవేయక పోవడంతో కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు అధికారులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు గ్రామపంచాయతీ లో జాతీయ జెండా ఎగరవేయగా వివిధ పార్టీల నాయకులు పార్టీల జెండా ఎగరవేసి ఘనంగా ఆవిర్భవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సర్పంచ్‌లు ఎంపీటీసీలు మండల నాయకులు వివిధ పార్టీల అధ్యక్షులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఉపసర్పంచ్ చేయూత



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన బత్తిని సరోజన, ధైనంపల్లి సారయ్య అనారోగ్యంతో బాధపడు తూ ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాలను శుక్రవారం ఎంపీటీసీ ధైనంపల్లి జమున, ఉపసర్పంచ్ సుమన్‌లు సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలి యజేశారు. ఒక్కొక్క కుటుంబానికి క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. వారివెంటవార్డు సభ్యులు ఇమ్మడిశెట్టి శ్రీనివాస్, ధైనంపల్లి పాపయ్య మారపల్లి ప్రభాకర్, నాయకులు మేరగుర్తి కర్ణాకర్, పులిచేరు సరేందర్, శివ, గాజే రాజేందర్, పొడిశెట్టి గణేష్, మారపల్లి మోహన్, బత్తుల కార్తీక్, కరణ్ బాబు, అల్లం శ్రీధర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ, మహబూబాబాద్
శనివారం 3 జూన్ 2023

తిరుమలగిరి ఈరెంటీ ద్వారా పాలకుర్తికి బస్సు నడపాలి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

హనుమకొండ నుండి పాలకుర్తి మండల కేంద్రానికిరోజుకు 45 నుండి 60 ట్రిప్పుల వరకు వరంగల్ డిపో బస్సులు ప్రతి రోజు నడుస్తున్నాయి. మండలంలోని గూడూరు గ్రామం నుండి తిరుమలగిరి, ఈ రెంటి ద్వారా పాలకుర్తికి ఉదయము సాయంత్రమం కనీసం రోజు రెండు ట్రిప్పులు బస్సు నడిపోవాలని ఆయాగ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ రెంటి గ్రామ ప్రజలు హనుమకొండకు వెళ్లాలంటే పాలకుర్తి కివచ్చి వెళ్లాల్సి వస్తుంది. తిరుమలగిరి గ్రామ ప్రజలకు నాలుగు కిలోమీటర్ల దూరం గూడూరుకు వస్తేనే తప్ప బస్సు ఎక్కే భాగ్యం లేదు. అత్యవసర సమయాలలో 108 వాహనము తప్ప ఇతరత్రా సౌకర్యం లేదు. బయటి ప్రపంచానికి ఏ గ్రామానికి వెళ్లాలన్నా గూడూరు కు వస్తేనే తప్ప ఇంకా తిరుమలగిరి గ్రామ ప్రజలకు ఎటువంటి సౌకర్యం లేదు. హనుమకొండ నుండి పాలకుర్తి కి వచ్చే బస్సులలో ఉదయం , సాయంత్రముఏదో ఒక బస్సునుతిరుమలగిరి ఈరెంటీ ద్వారా పాలకుర్తి కి బస్సు నడిపినట్లు అయితే స్కూలు పిల్లలకు, వద్దులకుఆసుపత్రికి వెళ్లేవారికి సౌకర్యంగా ఉంటుందనిస్థానిక ప్రజలు కోరుతున్నారు. వరంగల్ ఆర్టీసీ డిపో వారు రోడ్ సర్వే చేయించి బస్సు నడపాలనిస్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఉత్తమ తహసీల్దారుగా నాగేంద్రప్రసాద్



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొర్రూరు తాసిల్దార్ గోవర్ధనగిరి నాగేంద్రప్రసాద్ శుక్రవారం అవార్డు అందుకున్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టర్ కే శశాంక చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న తహసిల్దార్ గోవర్ధనగిరి నాగేంద్ర ప్రసాద్. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి నందుకుగాను అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాలోత్ కవిత, ఎస్పి శరచంద్ర పవర్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కోలాటాల శిక్షణ



నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ ప్రభుత్వం భాష సాంస్కృతిక శాఖ, పెరల్స్ ఆర్ట్ క్రియేషన్స్ సిద్దిపేట వారి సంయుక్త ఆధ్వర్యంలో బోనాల కోలాటం శిక్షణ శిబిరం శుక్రవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో పశువుల అంగడి పెద్దమ్మ దేవాలయం వద్ద ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి,ఎంపీటీసీలు నల్లగోని పుష్ప బాలకిషన్, అలువాల రాధాఎల్లయ్యలు పెద్దమ్మ దేవాలయంలో పూజలు చేసి ప్రారంభించారు.ప్రధాన శిక్షకులుగా సుందరి సుంకరి, శరత్ సుంకరి శిక్షకులుగా ఏదుల మహేశ్వరి బడికే కవిత ఘటం స్వామి ఉన్నారు.ఈ శిక్షణలో బచ్చన్నపేట,ఆలింపురం, ఆలేరు మండలం టంగుటూరు గ్రామాల మహిళలు శిక్షణ సమయంలో అందరికీ ఉచితంగా మంచినీటిని, బచ్చన్నపేట గ్రామ మహిళలకు ఉచితంగా చీరలు ఇస్తానని బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి తెలిపారు. అలాగే మహిళలందరికీ కోలలు ఉచితంగా అందిస్తానని ఎంపిటిసి పుష్ప బాలకిషన్ తెలిపారు. ఈశిక్షణ తరగతులు 15 రోజుల వరకు ఉంటాయని కోఆర్డినేటర్ జంగిడి సిద్దులు తెలిపారు ఈ కార్యక్రయమంలో కోఆర్డినేటర్ సిద్దులు, ఏనుగుల కనకయ్య, సోమల్ల రాజు పాల్గొన్నారు.

ఘనంగా సొసైటీ చైర్మన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బయ్యారం

సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రములోని శ్రీకోదండ రామ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కాచనపల్లి గ్రామంలోని కొమురం భీమ్ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 7 మండలాల స్థాయి వాలీబాల్ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య హాజరై క్రీడలను ప్రారంభించారు. ఆయనకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇటీవల మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జెడ్పీ చైర్మెన్ కోరం కనకయ్య సహాయ సహకారాలాతో ఏర్పాటు చేయబడిన కొమురం భీమ్ విగ్రహానికి గ్రామస్తులతో కలిసి నివాళులల్పించారు. మండల నాయకులతో కలిసి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. క్రీడలు స్నేహపూరిత వాతావరణంలో నిర్వహించుకోవాలని, క్రీడాకారుల సౌకర్యార్థం టెంట్లు, మంచి నీరు, మజ్జిగ లాంటి ఏర్పాట్లు చేసుకోవాలని వాలీబాల్ పోటీల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలేబోయిన వెంకటేశ్వర్లు, సర్పంచులు చింతా రమణమ్మ, ముడిగ వజ్జయ్య, కూసం మనెమ్మబిరమేష్, కుంజా కిరణ్, ఎంపీటీసీ సనప సోమేష్, నాయకులు పెద్దినేని వెంకటేశ్వర్లు, రాసమల్ల నాగేశ్వరరావు, నందగిరి భద్రయ్య, పగడాల శ్రీనివాస్, తొట్టి అశోక్, సుమన్, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, రావూరి సతీష్, ప్రసన్న కుమార్ యాదవ్, నిర్వాహకులు వేప రాంబాబు, కొట్టెం సతీష్, బొమ్మెల భాను ప్రసాద్, అలెం అనూక్, అలేం రవీందర్, జబ్బా రాకేష్, వేప రవికుమార్, ఆలెం దేవదాస్, ఆలేం బిక్షం, ముడిగే రాం ప్రసాద్, బచ్చల రాంబాబు(దొర) అలెం సాంబశివరావు(పటేల్), రాంబాబు, గణేష్, చింటూ పాల్గొన్నారు.

రైతు కష్టాల్లో ప్రభుత్వం భాగస్వామ్యం కావాలి



నవతెలంగాణ-కొత్తగూడ

రైతుల కష్టాల్లో ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో గతేడాది పంట నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడి చెక్కులను అంద చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ మండలాల్లో రైతులకు రెవిన్యూ రికార్డులు లేక ఎలాంటి లబ్ధి జరగడం లేదన్నారు. ఏజెన్సీ గ్రామాల్లోని రైతులను ప్రత్యేకంగా గుర్తించి మండల వ్యవసాయాధికారి గుర్తింపుతో పంటలకు భీమా వర్తింప చేయాలని అన్నారు. భీమా చేసుకునేందుకు చూపిన శ్రద్ధ భీమా సొమ్ము చెల్లించడంలో చూపడం లేదని కంపెనీలపై ప్రభుత్వ అజమాయిషీ ఉండాలన్నారు. రైతు బందు, ఇన్పుట్ సబ్సిడీ డబ్బులను పంట రుణాల కింద బ్యాంకు అధికారులు జమ చేసుకోకుండా రైతులకు ఉపయోగపడే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మల్లెల రణధీర్, ఎంపిపి బానోతు విజయ రూప్ సింగ్,జడ్పీటీసీ పులుసం పుష్పలత,వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్, తహసీల్దార్ చందా నరేష్, ఏఓ ఉదయ్, ఏఈఓ రాజు,రైతులు పాల్గొన్నారు.

గీత బీమా గడువు పెంచాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన గీత బందు పథకం ఇన్సూరెన్స్ కల్పించుటకు ఆన్లైన్ ప్రక్రియ మే 30వ తారీకు వరకు ముగిసిందని చాలామంది వివిధ కారణాలతో ఆన్లైన్ చేసుకోలేదని ఆన్లైన్ దరఖాస్తులగడువును మరో 10 రోజులు పెంచాలని కల్లుగీత గాని ఈ సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్ కోరారు శుక్రవారం మహబూబాబాద్ లో ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్ నాయక్ వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా మండలాల్లో కార్మికులు ఎండల మూలంగా కనుల మూలంగా ఆన్లైన్ ప్రక్రియ చేసుకోలేదన్నారు.ఆన్లైన్ చేసుకునే ప్రక్రియను మథో పది రోజులు పెంచి కార్మికులకు సహాయం చేయాలని కోరారు.

రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి

రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు పి.ఉమేష్ రెడ్డి

నవతెలంగాణ-దంతాలపల్లి

రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఐక్యవేదిక డిమాండ్ చేసింది. మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు రేషన్ డీలర్లతో చర్చలు జరపాలని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పొన్నాల ఉమేష్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం 30వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గత మూడు నెలల నుండి కమిషన్ రావడంలేదని ఫలితంగా రేషన్ డీలర్లు అందరం ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డీలర్లకు రావలసిన కమిషన్ వెంటనే ఇవ్వాలని కోరారు. రేషన్ డీలర్ చనిపోతే వారి కుటుంబానికి దాన సంస్కారాలకు రూ 20 నుంచి 30వేల వరకు చెల్లించాలని,కుటుంబ సభ్యులకు వర్తించే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి చేపట్టే మీ అత్తరైజేషన్ రెన్యువల్‌ను ఐదు సంవత్సరాలు లేదా ఎలాంటి రెన్యువల్ లేకుండా శాశ్వత ప్రతిపాదికన కొనసాగించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక

నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రాకేష్, ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయంలో ఎఫ్‌డిఓ చంద్రశేఖర్, అటవీశాఖ కార్యాలయంలో సురేష్, గూడూర్ సర్కిల్ స్టేషన్‌లో సిఐ యాసిన్, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సిఐ బిక్షపతి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సూపర్డెంట్ డాక్టర్ వీరన్న, అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి యమున, తీగలవేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాంబాబు, వివిధ శాఖలో ఆయా శాఖల అధికారులు సిబ్బంది జాతీయజెండాలు వేరువేరుగా ఎగరవేశారు.ఆయా గ్రామాలలో సర్పంచులు జెండాలను ఎగురవేశారు మండల పరిషత్ అధికారి రోజా రాణికి ఉత్తమ సేవలందించినందుకు ఉత్తమ అవార్డు జిల్లా కేంద్రంలో తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయంలో జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, ఎంపీడీవో రోజా రాణి పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో అప్పుల పాలైన తెలంగాణ : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ధనిక రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అప్పుల పాలయిందని టిపిసిసి సభ్యులు, మాజీ శాసన సభ్యులు ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. జనగామలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 1400 మంది అమరుల ఆత్మ బలిదానానికి, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బతుకులు బాగుపడతాయని నమ్మితే టీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో దళిత ముఖ్యమంత్రి లేడని, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని, దళిత బంధు అందరికీ లేదని, ఇంటికి ఉద్యోగం, నిరుద్యోగ భతి లేవని, ఉచిత ఎరువులు సరఫరా కావడం లేదని, రైతు రుణమాఫీ లేదని, రైతులకు పంట నష్టపరిహారం అందలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని, కొత్త రేషన్ కార్డుల ఊసే లేదని, ఉద్యమకారులకు గౌరవం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లెల సిద్దారెడ్డి, గంగ%శీ% నరసింహారెడ్డి, దయాకర్ రెడ్డి, బనుక శివరాజ్ యాదవ్, వంగాల మల్లారెడ్డి, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోతే శ్రీనివాస్, ఆకుల లక్ష్మయ్య, నాగులపల్లి శ్రీనివాస్, పిట్టల సతీష్, జయ మల్లేశం, బండారు శ్రీనివాస్, కడారు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



పొన్నాల ఆధ్వర్యంలో టీపీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు ఆయన కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిసిసి మెంబర్ చెంచారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మన్సానిపల్లి లింగాజీ, పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కొనియాడుతూ ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా నాయకులు ఉడత రవి, కౌన్సిలర్ రంగాల కళ్యాణి, చటాకోడూరు పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, జక్కుల వేణుమాధవ్, ఓ బి సి రాష్ట్ర నాయకులు మల్లేషు, వేముల మల్లేష్, సుల్తాన్ రెడ్డి, రంగు రవి, పూల సుధాకర్, వేముల రాజు, మోర్తాల ప్రభాకర్, లింగయ్య, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య హక్కులకై పోరాటం చేద్దాం

తమ్మెర విశ్వేశ్వరరావు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల పార్టీ కార్యదర్శి కామ్రేడ్ గట్టు శ్రీమన్నారాయణ జాతీయ పతాకావిష్కరన చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావుమాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్న ఇంకా తెలంగాణ ప్రజల వాక్ స్వాతంత్రం, ప్రజాస్వామ్య హక్కులను ఉమ్మడి రాష్ట్రంలో కంటే హీనంగా తెలంగాణ ప్రభుత్వం కాలరాస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.తెలంగాణ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఇంకా ఈ ప్రజలకు నెరవేర్చకుండా కాలం గడుపుతూ ఉన్నదని, ముఖ్యంగా పేద వర్గాలకు డబల్ బెడ్ రూమ్ పథకం అందని ద్రాక్షలాగా మారిందన్నారు.ఒక పక్కన ధరలు పెరుగుతూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ పథకాన్ని 3 లక్షలకు కుదిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,అలాగే పోడు భూములు పంచుతామని చెప్పి ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఆదరాబాదరాగా అర్హులైన వాళ్లకి భూములు పంచకుండా టిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులకు మాత్రమే ఈ పంపిణీ జరిగే అవకాశాలు ఉన్నట్లుగా తోస్తున్నదని ఆయన ఆరోపించారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ పథకం ఇంతవరకు అమలు చేయలేక పోవటం వల్ల రాష్ట్ర రైతాంగం బ్యాంకులలో అప్పులు, వడ్డీలు అధికంగా పేరుకు పోతున్నాయని ఆయన తెలిపారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం ఆరుగాలం



కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేయడంలో తీవ్ర జాప్యం జరగటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కాబట్టి తెలంగాణలో కూడా వాక్ స్వాతంత్రం లేకుండా ప్రశ్నించే వ్యక్తులను గహనిర్బంధాల పేరిట పోలీసు దశ్యాలకు పాల్పడుతూ ఉన్నదని, ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనలకు సైతం ప్రతిపక్ష పార్టీల నాయకులను గృహనిర్బంధించేయడం విచారించదగ్గ విషయంఅని అన్నారు. ఇప్పటికైనా ఈ పరిణామాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యుతంగా పోరాటం చేయవలసిన అవసరం ఉన్నదని ఆ దిశగా అందరూ కలిసి రావాలని విశ్వేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు మంగళంపల్లి మల్లయ్య, మంగళంపల్లి ఎల్లయ్య, గ్రామ శాఖ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ప్రభాకరు, హమాలీ నాయకులు పాల్గొన్నారు.

విప్లవోద్యమాన్ని ప్రజలే కాపాడుకుంటారు



నవతెలంగాణ-గూడూరు

పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగు నింపటానికి జరుగుతున్న భారత విప్లవ ఉద్యమంలో ప్రజలు అనేక త్యాగాలు చేసి కాపాడుకున్నారని సిపిఐ(ఎంఎల్) ప్రజాపందా ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు పూనెం ప్రభాకర్ అన్నారు.పార్టీ సానుభూతిపరురాలు బొమ్మోజు సర్వస్వతమ్మ సంతాప సభ నేడు మట్టేవాడ గ్రామంలో కే సముద్రం సంయుక్త మండలాల సహకరించి పైన్ల యాకయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సంతాప సభ ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలు విప్లవద్యమంలో భాగస్వాములు విప్లవ పార్టీల కార్యకర్తలను కన్న బిడ్డల కంటే ఎక్కువగా కాపాడుకున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు పోలీసులు పల్లెలపై పడి విప్లవ కార్యకర్తలను పట్టుకోవడానికి చేసిన ఎన్నో కుట్రలు వ్యక్తుల నుండి ప్రాణాలకు తెగించి కాపాడుకున్నారన్నారు.పాలకవర్గాలు నేడు ప్రజలను ముఖ్యంగా పేద దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల వారిని తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ కుట్రలో భాగంగా కులాల మధ్య అడ్డుగోడలు కట్టుకుంటూ కుల చైతన్యాన్ని పెంచుకుంటూ చైతన్యాన్ని మధు బారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతా ఐక్యమై మార్క్సిజం, లేనినిజం, మావో ఆలోచన విధానాన్ని అధ్యయనం చేసి ఆచరించాలని అప్పుడు మాత్రమే పేదలపై సాగుతున్న దోపిడీ అని చేత వివక్షత దూరం అవుతాయని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంత విప్లవోద్యమంలో గూడూరు మండలంలో మట్టేవాడ గ్రామానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని కొనియాడారు. కామ్రేడ్ చంద్రన్న,కామ్రేడ్ ప్రభాకర్ అన్న అనేక ఇతర దళాలకు ఆశ్రయం ఇచ్చి అన్నం పెట్టి ఆకలి తీర్చిన గొప్ప తల్లి సరస్వతి అని అన్నారు. ఆమె మరణం మట్టేవాడ గ్రామానికి కాకుండా ప్రజాపంద పార్టీకి కూడా తీరని లోటు అని అన్నారు.

సంబరాలు కాదు... సమస్యలు పరిష్కరించండి

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ ఆవిర్భావ సంబరాలు జరపమని అధికారులకు హుకుం జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం మండలంలోని బాలాజీపేట వరదయ్య కుంటలో పని చేస్తున్న ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి, కూలీల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఉపాధి కూలీలు మాట్లాడుతూ కనీస వేతనాన్ని కూడా అమలు చేయకుండా, రోజుకు 100 నుండి 150 రూపాయల లోపే వేతనం వస్తుందని,అవి కూడా ప్రతి వారం వారం చెల్లించకపోవడం వలన అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు మంచినీరు, నీడ, ప్రాథమిక వైద్య కిట్టు సౌకర్యాలు లేవన్నారు. పారా గడ్డపారలు ఇవ్వడం లేదన్నారు. ఈ సందర్భంగా నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు, వలస కూలీలకు కొంత జీవనోపాధిగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులను తగ్గిస్తూ క్రమక్రమంగా ఈ పథకాన్ని ఎత్తి వేయుటకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి చట్టపరంగా ఉన్న హక్కులను ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయడం లేదని అమలు చేయమని అడిగినా పట్టించుకునే నాధుడే లేడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా కొనసాగించాలని తగిన నిధులు కేటాయించాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తూ రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించి, ప్రతివారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రమాదాలకు గురైన ఉపాధి కూలీలకు వైద్య సదుపాయం కల్పిస్తూ, సెలవులతో కూడిన వేతనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ఆవిర్భావ సంబరాలు జరపమని పిలుపునివ్వడం తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మ బలిదానాలు చేసిన అమరవీరులకు ద్రోహం చేయడమేనని అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలులేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వ్యవసాయం చేస్తున్న రైతులకు గిట్టుబాటు కాక ఆత్మహత్యల పరంపర కొనసాగుతోందని, కార్మిక చట్టాలను సవరిస్తూ కార్మికుల కనీస హక్కులను కాలరాశి వేస్తూ చట్టాలు చేస్తున్నారని, ఇందుకేనా దశాబ్ది ఆవిర్భావ సంబరాలు జరుపుకోవాలని కెసిఆర్ ప్రభుత్వం ఆదేశించడని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బంగారు తెలంగాణ పేరుతో ప్రజలకు బ్రతుకుతెరువులేని తెలంగాణగా మారుస్తున్నందుకా సంబరాలు జరపడం అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానాలు చేసిన అమరుల త్యాగాల పోరాట స్ఫూర్తితో కెసిఆర్ నియంత పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధనకై మరో పోరాటానికి సిద్ధంగా కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న, ఎస్ సునీత, కొత్త రామదాసు, ఎర్రమళ్ళ వెంకన్న, నిమ్మరబోయిన సహదేవ్, రాంబాయి, మంగమ్మ, వేల్పుల సీత, గంగారబోయిన వెంకన్న, గణేష్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారులను ప్రభుత్వం విస్మరిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-గార్ల

ఎన్నో నిర్బంధాలు,లాఠీ చార్జీలు, కేసులు జైలు జీవితాల మధ్య ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని చేపట్టిన ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం విస్మరిస్తుందని బిఎస్పి పార్టీ నియోజకవర్గ కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బిఎస్పి పార్టీ అధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులను స్థానిక వర్తక సంఘం భవనంలో శుక్రవారం శాలువాలను కప్పిఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అజ్మీర వెంకన్న అధ్యక్షతన జరిగిన సన్మాన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మే లేకపోతే స్వరాష్ట్రం సిద్ధించేది కాదని చెప్పారు. మలిదశ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు కేటాయించాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఎస్పి అధికారంలోకి వస్తే మలిదశ ఉద్యమకారులకు ప్రత్యేక స్థానం కల్పించి వారి సంక్షేమానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఉద్యమకారులు భూక్య నాగేశ్వరరావు, శీలం శెట్టి ప్రవీణ్ కుమార్, గట్టు అనంతరాములు,జడ సత్యనారాయణ, జి.సత్రు, వజ్రం,జి.మురళి తారక్, టి.శ్రీనివాస్,కె.జగదీష్,వీరాస్వామి, సాగర్,యాకూబ్ పాషా,చారి,సురేష్, సతీష్, గణేష్, సురేందర్, రవి, సునీత, కుమార్, భాస్కర్, శ్రీకాంత్, జి.వెంకటరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, వై.రాజశేఖర్, బిఎస్పి కార్యకర్తలు ఉన్నారు.

అమరులు చేసిన త్యాగం మరువలేనిదీ : ఆర్డీవో



నవతెలంగాణ-తొర్రూరు

ఎందరో అమరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, వారి త్యాగాలు ఎప్పుడూ మరువలేనివని ఆర్డిఓ ఎల్ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్తూపానికి మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కమిషనర్ సింగారపు కుమార్, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ గంద్రతి సతీష్, తాసిల్దార్ నాగేంద్రప్రసాద్‌లతో కలిసి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సర్వోత్తముక అభివృద్ధికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏన్నమనేని శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ కట్ట స్వామి, కౌన్సిలర్లు గుగులోతు శంకర్, కొలుపుల శంకర్, నాయకులు గుండాల నరసయ్య, జైసింగ్, దొంగరి శంకర్, బిజ్జల అనిల్,కుర్ర శ్రీనివాస్, మనిరాజ్, జంప, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ చిత్ర పటానికి పాలభిషేకం

నవతెలంగాణ-గార్ల

ప్రత్యేక రాష్ట్ర వెనుకబాటుతనాన్ని గుర్తించి రాష్ట్ర ఏర్పాటుకు జరుగుతున్న పోరాటంలో వందలాది మంది విద్యార్థుల బలిదానాలను చూసి చలించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి 60 ఏండ్ల కలలను సాకారం చేసిన తల్లి సోనియా గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక నెహ్రూ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శుక్రవారం జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల స్మారకస్థూపం వద్ద పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సోనియా గాంధీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావూరి వెంకటరామయ్య, ఎంపీటీసీలు మాళోత్ వెంకట్ లాల్, పసుపులేటి సుజాత రామారావు, ధనియాకుల రాజకుమారి,నాయకులు టి.కృష్ణగౌడ్, శంషాద్ బేగం,గంగా, శారద, కోటేశ్వరరావు, నవీన్, నాగేష్,లచ్చిరాం, బిక్కు,హరి, సుందర్, కమల, నాని, వశ్యా, జన్నయ్య, రామారావు, బావు సింగ్ మాణిక్యరావు, సురేష్, శేఖర్, రవి,లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావన వేడుకలు

నవతెలంగాణ-తరిగొప్పుల

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు మండల కేంద్రంలో పాటు పల కేంద్రాల్లో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీ జొన్న గొని హరిత సుదర్శన్ గౌడ్, తహసిల్దార్ హరిప్రసాద్, ఎస్ఐ నరేష్‌లతో పాటు అన్ని గ్రామాలలో సర్పంచుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, బారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : భారతీయ జనతా పార్టీ మండలం అధ్యక్షులు గొరిగే సంపత్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి విగ్రహం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జాతీయ జెండా ఎగరవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ జిల్లా మోర్చా అధ్యక్షుడు సోమిడి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏదునూరి నాగరాజు, ఉపాధ్యక్షులు నల్లబాబు, జిల్లా నాయకులు కెమెడీ వీరస్వామి, ఎడ్ల వసంత్, యువ మోర్చా అధ్యక్షులు జుట్టు యాకు, లింగాల ,ఆదిత్య, కార్తీక్ ,మధు, తదితరులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఆకాంక్ష నెరవేర్చిన తెలంగాణా తల్లి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయ మనోహర్ ఎంపీటీసీ కేమిడి బిక్షపతి గ్రామ శాఖ అధ్యక్షులు రాజి రెడ్డి జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి నేలపొగుల ఎంపీటీసీ గుగ్గిళ్ళ నర్సయ్య నాగారం సర్పంచ్ బొట్ల భాస్కర్ కళ్లెం మాజీ ఎంపిటిసి రమేష్ బిట్ల నాగభూషణం మాజీ సర్పంచ్ కేమిడి సాయి మల్లయ్య నీలం మోహన్ వంగ ఉప్పలయ్య ఓబీసీ సెల్ సభ్యులు బెజ్జం ఆంజనేయులు జోగు రాజు బీట్ల.ఉప్పలయ్య కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం ఉపేందర్ కళ్లెం గ్రామ శాఖ అధ్యక్షులు నగేష్ యూత్ నాయకులు కొమ్మాయిపల్లి విజయ్ గ్రైని ప్రవీణ్ కడకంచి నర్సింలు పడిదె రాజశేఖర్, లింగాలగణపురం గ్రామ ఎస్సీసెల్ ప్రసిడెంట్ రాగల్ల ఆనంద్, గట్టగల్ల యాదయ్య, కొత్తపల్లి ఉప సర్పంచ్ కొమురయ్య, మడిపోజు కృష్ణమూర్తి ప్రకాష్, నాయక్ రాజు విజయ్, నాగరాజు శివ శంకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

నవతెలంగాణ-నర్మెట్ట

ఊరూరా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వింహిచరు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రము లోని ఎమ్మార్వో కార్యాలయం లో తాసిల్దార్ శ్రీనివాస్, పోలీస్ స్టేషన్లో సిఐ నాగబాబు, ఎంపిడివో కార్యాలయం ఎంపీపీ గోవర్ధన్, నర్మెట్ట గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవరణలో సర్పంచ్ కమలాకర్ రెడ్డి, మచ్చుపహాడ్ గ్రామంలో శివ రాజు, ఆయా గ్రామాలలో సర్పంచలు, నర్మెట్ట ప్రధాన రోడ్డులో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అంజయ్య, ఎంపిడివో కార్యాలయంలోఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ విజయమనోహర్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ శంకరయ్య, పోలీసుస్టేషన్ ఎస్ ఐ ప్రవీణ్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీశైలం, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి,పిహెచ్‌సిలో డాక్టర్ కరుణాకర్ రాజు, ప్రభుత్వ పాఠశాలల్లో పద్మ, మర్తా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పుష్ప కుమారి, కస్తూర్బాగాంధీ బాలికల వసతి గృహంలో అన్నపూర్ణలు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అన్ని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు అమరుల త్యాగాలను స్మరిం,చుకున్నారు. మండల పార్టీ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం తెలంగాణ తల్లికి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో మల్లికార్జున్, ఏపిఎం శంకరయ్య, అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. మండల కేంద్రంతోపాటు ఎలా మండలం లోని గ్రామపంచాయతీలలో ప్రభుత్వ కార్యాలయాల ముందు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బిఆర్ఎస్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, శాఖ కార్యాలయంలో పాలకుర్తి ప్రసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లింగమూర్తి, పోలీస్ స్టేషన్లో సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, ప్రొఫెషనరీ కార్యాలయంలో సిఐ సంతోష్ రెడ్డి, ఐలమ్మ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జేఎంఎస్ విజయ్ కుమార్, పాలకుర్తి గ్రామపంచాయతీలో సర్పంచ్ వీరమనేని యాకాంతరావు తో పాటు ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ఆటో యూనియన్లు ఆవిర్భావ వేడుకల సందర్భంగా త్రివర్ణ పథకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్, ఎస్సైలు తాళ్ల శ్రీకాంత్, యాకూబ్ హుస్సేన్, మండల వ్యవసాయ అధికారిని పెద్దిరెడ్డి వరలక్ష్మి, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు

నవతెలంగాణ-నెల్లికుదురు

పాఠశాలలు ప్రారంభంలోపే విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి గుగులోతు రాము అన్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ప్రభుత్వ ఉచితంగా పంపిణీ చేసిన ఏకరూప దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గతంలో పాఠశాలలు ప్రారంభమై నెలలు గడిచిన ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు అందేవి కావని ప్రస్తుతం జూన్ 12 నాటికి పాఠశాలలు ప్రారంభం అనే పద్యంలో అంతకు ముందుగానే విద్యార్థులకు యూనిఫాం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
శనివారం 3 జూన్ 2023

ఎర్రబెల్లి స్వర్ణకు ఘన సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వరంగల్ జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికై మొదటిసారి పర్వతగిరి మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ కు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము రమేష్, సోషల్ మీడియా వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎర్రబోయిన సాంబరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు మూడు దేవరాజ్, పిట్టల లోకేష్, యాకూబ్, దేవరాజ్, మనీ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

35వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా కనుగంటి స్వామి



నవతెలంగాణ-మట్టెవాడ

35వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా శివనగర్ కు చెందిన కనుగంటి స్వామి నీ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అధికారికంగా శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా కనుగంటి స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు బాధ్యతగా డివిజన్లో కార్యకర్తలను కలుపుకొని పోతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి శయాశక్తుల కృషి చేస్తానన్నారు. అధ్యక్ష పదవి రావడానికి కృషి చేసిన 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కనుగంటి స్వామి ని శాలువాతో సత్కరించారు.

ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవ వేడుకలు









నవతెలంగాణ-పరకాల

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పిలుపుమేరకు 22 రోజులు రాష్ట్రంలో పండుగల దశాబ్ద ఉత్సవాలు జరుపుకోవాలని ఆదేశానుసారం శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం తెలంగాణ తల్లికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక తొమ్మిదేళ్ల పాలనలో ఎంతో సువర్ణ పాలల్లో రాష్ట్రం అభివద్ధి చెందుతుందని అన్నారు .రాబోయే పాలనలో సైతం మరింత అభివద్ధి చెందేలా సీఎం అనేక సంక్షేమ పథకాలను నిరుపేదలకు, అన్ని వర్గాల ప్రజలకు తీసుకువచ్చేలా కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని వనరులను రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం స్థానిక అమరధామంలో తెలంగాణ జాతిపిత, సిద్ధాంత గ్రంథకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘననివాళులర్పించారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఆర్డీఓ, తహాశీల్దార్, మండల ప్రజా పరిషత్ ,ప్రభుత్వ ఆసుపత్రి, ఏసిపి కార్యాలయం, పోలీస్ స్టేషన్ల, మున్సిపాలిటీ కార్యాలయం ,వ్యవసాయ మార్కెట్ ,ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా అధికారులు జాతీయ జెండాను ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేశారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన వీధులు ,రోడ్డు డివైడర్లకు విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేసి ఉత్సవాలను సంబరాలు అంబరాన్ని అంటే ఎలా అధికారులు పాలకులు ప్రత్యేక ఏర్పాట్లు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం లో భాగంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్థానిక బస్టాండ్ కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే 2024 సంవత్సరం ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని అందుకు రాష్ట్ర ప్రజలు ముందస్తుగానే రాష్ట్ర అధికార పార్టీపై వ్యతిరేక ధోరణిలో ఉన్నారన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ను ఎప్పుడు ఎప్పుడు పదవి నుండి దింపి ఇంటికి పంపిద్దామని ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ హయలో నిరుపేదలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో రూ.120 కోట్ల ప్రజాధనాన్ని దశాబ్ది ఉత్సవాల పేరుతో దుర్వినియోగం చేయడం సమాజ సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు రెడ్డి, చంద్రమౌళి, రంజాన్ అలీ , సమన్ ,సూర సతీష్ ,రూప చందర్, రామ్మూర్తి ,తదితరులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

నెక్కొండ :మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో తెలంగాణా ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలపై సాధించుకున్న తెలంగాణ లో ప్రతీవర్గానికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇచ్చి తెలంగాణ సాకారం చేసిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలన్నారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ,తెలంగాణ ఉద్యమకారులకు పాదాభివందనం చేస్తూ తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావశుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు బక్కిఅశోక్ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు, వివిధ గ్రామాల అధ్యక్షులు,ఎంపిటిసిలు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లునావత్ కమల ముందుగా దివంగత ప్రొఫెసర్ డా.జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు లునావత్ కమల జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే తహాశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కోమిఅజ్మీరా, పోలీస్ స్టేషన్ లో ఎస్సై దేవేందర్, పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంతి, జెడ్పీ ఎస్ ఎస్ హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు ఎం డి.జలీల్, కేజీబివి లో స్పెషల్ ఆఫీసర్ మాధవి,మోడల్ స్కూల్‌లో ఇంచార్జి ప్రిన్సిపాల్ వివి.గణేష్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సమ్మయ్య, మదర్ థెరిస్సా మండల సమాఖ్య కార్యాలయంలో ఏపిఎం టి.కష్ణమూర్తి,వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏఓ ప్రశాంత్ కుమార్, కల్లెడ సొసైటీ కార్యాలయంలో చైర్మన్ మనోజ్‌కుమార్, చౌటపల్లి సొసైటీ కార్యాలయంలో చైర్మన్ గొర్రె దేవేందర్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, జీపీ కార్యాలయంలో సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు అలాగే మండలంలోని ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో స్థానిక సర్పంచ్‌లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల లలో ప్రిన్సిపల్స్ అలాగే స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరణ లు చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ...

మండల కేంద్రం లో మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీని వాస్‌నాయక్ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇచ్చిన సోని యాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం ఎర్రబెల్లి స్వర్ణ మాట్లా డుతూ 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు చూసి చలించిన సోనియా గాంధీ తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందని ఆలోచించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థులను,రైతులను పట్టించుకోకుండా, మాయ మాటలు చెబుతూ మోసం చేస్తూ వారి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తుందని, రాబోయే రోజుల్లో తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకొని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్, పర్వతగిరి ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, వడ్లకొండ ఎంపీటీసీ అత్తి రేవతి, తురుకల సోమారం ఎంపీటీసీ సరోజన,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము రమేష్,వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రబోయిన సాంబరాజు యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు బందెల వెంకన్న, వాణిజ్య సెల్ అధ్యక్షులు ధారం పూర్ణచ్చందర్, మండల ఎస్ స్సి సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శంకర్, ఎస్ టి సెల్ అధ్యక్షులు లచ్చు నాయక్,మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు మాసాని సువర్ణ, ఉపాధ్యక్షురాలు సావిత్రి,సొసైటీ డైరెక్టర్ యాక్య,పర్వతగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు కుసం రామ్ చందర్,కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు రాణా ప్రతాప్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు దేవేందర్, లోకేష్, మూడు దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం

నర్సంపేట : కాంగ్రెస్ జాతీయ నేత సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించి సోనియాగాంధ్ర చిత్రపటానికి పాలాభిషకం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, ఓబీసీ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు బత్తిని రాజేందర్, కౌన్సిలర్‌లు ఎలగంటి విజయ్‌కుమార్, నాయకులు ముల్కల సాంబయ్య చింతల సాంబరెడ్డి, కాట ప్రభాకర్, గంధం నరేందర్, మాదాసి రవి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అయూబ్, గాజుల రమేష్, వేముల సారంగం, బ్లాక్ మహిళ కాంగ్రెస్, అధ్యక్షురాలు ఆడెపు రమ, పట్టణాధ్యక్షురాలు నూనె పద్మ, దండెం రతన్ కుమార్, గోపు మహేందర్, దేశి లక్ష్మీ, భూక్య రజిత, తదితరులు పాల్గొన్నారు.

వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో..

తెలంగాణ అవతరణ దినోత్సవంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ మోతె కలమ్మ, ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆర్డీవో సీ.శ్రీనివాసులు, ఏసీపీ సంపత్‌రావు, సీఐ పులిరమేష్, తహసిల్దార్ వీ.రాంమూర్తి, వివిధ ప్రభుత్వ ఇంజనీరింగ్ కార్యాలయాలు, వివిధ శాఖ కార్యాలయాల ఎదుల జాతీయ జెండా ఆవిష్కరించారు. సీనియర్ సిటిజన్ కార్యాలయం ఎదుట ఎర్ర జగన్మోహన్‌రెడ్డి జెండాను ఎగరవేశారు. జిల్లా ఆసుపత్రి ఎదుట ఇన్‌చార్జి రింటెండెంట్ డాక్టర్ మనోజ్‌లాల్, డీసీసీబీ బ్యాంక్ ఎదుట మేనేజర్ కే.నరేందర్, గ్రంథాలయం ఎదుట సంస్థ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి, సీపీఐ కార్యాలయం ఎదుట ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పంజాల రమేష్ జాతీయ జెండా ఎగరవేశారు. సర్వకారుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుడు తొగటి రాజ్‌కుమార్ చారి విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు.సంఘం పట్టణాధ్యక్షులు శ్రీరామోజు లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు జయకుమార్, కొండపర్తి దేవేందర్, కాసుల లక్ష్మణ్, రమేష్, గోవర్ధన్, హరిప్రసాద్, తొగటి భాస్కర్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఎస్సై తోట మహేంద ర్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ సరోజ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ విజేందర్, తహసిల్దార్ బన్సీలాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ఎగురవేసి మండల ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఖానాపురం : తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు కావస్తుండడంతో ప్రభుత్వం మండలంలో చేపట్టిన పలు అభివద్ధి కార్యక్రమాలపై సమావేశాలు నిర్వహించి దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అధికారులు అభివద్ధి పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని స్థానిక ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, ఎంపీటీసీ బోడ పూలు భారతి, ఎంపీడీవో సుమనవాని, ఎంపీఓ పసరగొండ రవి, పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పద్మ, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, అటెండర్లు సుజాత, చంద్రమౌళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : 2014 జూన్ రెండో తేదీన 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం.. తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకొని పదో ఏట అడుగుపెట్టింది.. స్వల్పకాలంలోనే దేశ యవనికపై తనదైన ముద్రవేసిన తెలంగాణ.. పదేళ్ల పండుగను శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. రక్షకభట నిలయంలో ఎస్సై బండారి రాజు, తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మండల మేజిస్ట్రేట్ కార్యాలయంలో తహశీల్దార్ సత్యనారాయణ, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ రామచంద్రారెడ్డి, రైతు వేదిక వద్ద రైతు బంధు మండల కోఆర్డినేటర్ సురేందర్ రావు, మండలంలోని వివిధ గ్రామాల్లోని గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తదుపరి మిఠాయి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా పార్టీ నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీలు బిల్లా రాధికా సుభాష్ రెడ్డి, ఐత రాంచందర్, బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వు కాశినాథం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, పీఏసీఆస్ డైరెక్టర్ సోమా నాయక్, యాదగిరి, నాయకులు ఠౌడిశెట్టి రామ రావు, ముద్రబోయిన సుధాకర్, సత్తూరి నాగరాజు, భాషబోయిన సుధాకర్, మచ్చ సత్యం, ఎండీ అక్బర్, పోగులకొండ వేణు, శ్యాం సుందర్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, మైస వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. మండలంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ నానబెయిన రాజారాం, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ శెట్టిపల్లి మురళీధర్ రావు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నగేష్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, తాసిల్దార్ కార్యాలయంలో దూలం మంజుల జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.

హనుమకొండ చౌరస్తా : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కళను సాకారం చేసినందుకు ఏఐసీసీ మాజీ అధ్యక్ష రాలు సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభి షేకం చేశారు.అనంతరం నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీని ప్రారంభించి అదాలత్ జంక్షన్ లో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద అమర వీరులకు నివాళలర్పించి కాజీపేట వరకు బైక్ ర్యాలీ కొనసాగించారు. నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా హన్మకొండ జిల్లా ప్రజలందరికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం విద్యార్థులు, యువత పోరాట పటిమను గమనించి, తెలంగాణా మెజారిటీ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను నెరవేరుస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, నీళ్ల, నిధులు, నియమాకాల నినాదంతో దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఇంచార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు బండ్రు శోభా రాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, పరకాల నియోజకవర్గ బాధ్యులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, ఎస్సీ డిపార్టుమెంటు నేషనల్ కో-ఆర్డి నేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా ఐఎన్‌టీయూసీ చైర్మన్ కూర వెంకట్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ పింగిలి వెంకట్రాం రెడ్డి, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ రాజ్ కుమార్, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, టీపీసీసీ మాజీ కార్యదర్శి బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, టీపీసీసీ ఓబిసి కో-ఆర్డినేటర్స్ బిన్నీ లక్ష్మణ్, తౌటం రవీందర్, పులి రాజు టీపీసీసీ మైనారిటీ డిపార్టుమెంటు ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజ మొహినుద్దిన్ అహ్మద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జేఏసీ ఆధ్వర్యంలో ...

హనుమకొండ జిల్లా జేఏసీ న్యూ లయోలా హైస్కూల్ కుమార్ పల్లి మార్కెట్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఘనంగా ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ముందుగా తెలంగాణ కోసం అమరులైనటువంటి అమరవీరుల స్థూపానికి నివాళలర్పించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, ఆ తర్వాత హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్, న్యూ లయోలా స్కూల్ చైర్మన్ తాడిశెట్టి క్రాంతి కుమార్ జెండా వందనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తాడిశెట్టి రాజేశ్వరరావు, కార్తీక్, రవీందర్, కష్ణ, అన్వర్, వాజిద్, ముక్తార్, నబి, సౌజన్య, ప్రసన్న, నాగలక్ష్మి ,ప్రసన్న ,అమ్రిన్, గౌసియా, శిరీష, స్వప్న, మాధవి తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : మండలంలోని ఆయా గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల శ్రేణులు, యువత, విద్యార్థిలోకం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో జాతీయ పతకాలను ఎగురవేయగా బీఆర్ఎస్ నాయకులు త్రివర్ణ పతాకాలతో పాటు గులాబీ జెండాలను ఆవిష్కరించి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మండల కేంద్రం హసన్‌పర్తితో పాటు నియోజకవర్గ కేంద్రాలలో జాతీయ జెండాను, తెలంగాణ రాష్ట్ర పార్టీ జెండాను ఆవిష్కరించగా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి సంబురాలు జరుపుకున్నారు.

కాజీపేట : కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తున్నాను తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటారని,ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కడిపికొండ బ్రిడ్జి నుంచి అదాలత్ అమరవీరుల స్తూపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరై ర్యాలిని ప్రారంభించారు.అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులు పూర్ణ చందర్, సిహెచ్ అరుణ, బాల్య పూల, నరసింహ చారి,శంకర్ రావు, తిరుపతి, ఉప్పలయ్య లను సన్మానం చేశారు. సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ అమరవీరుల కుటుంబాలను అన్నివిధాలుగా ఆదుకుంటామని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, హనుమకొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, హనుమకొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్, స్టేట్ ఓబీసీఎల్ కోఆర్డినేటర్ ధనరాజ్, విజయ్ కుమార్, కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, ఎండి జమీర్, మండల సమ్మయ్య, భరద్వాజ్, వస్కుల శంకర్, బైరి వరలక్ష్మి లింగమూర్తి, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని కాజీపేట ఆర్ఇసి నందుగల ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం నందు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ లక్ష్మణ్ నాయక్ హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరి 10 సంవత్సరాలు అవుతుందని, రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఎస్ మురళీధర్, సీఐ రమేష్ చందర్, సిబ్బంది సంతోష్, పరశురాములు, రాజమౌళి, జగదీష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

























ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య అనుమంతు, సహాయక రిజిస్టర్ డాక్టర్ నరసింహారావు కళాశాల బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ

శనివారం 3 జూన్ 2023

6

మట్టిపెళ్లలు కూలి యువకుడు మృతి



నవతెలంగాణ-రాయపర్తి

బావి పూడిక తీస్తుండగా మట్టిపెళ్ల పైన పడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం సర్నేనిగూడెంకి చెందిన రూపాని నరహరి-యశోద దంపతులు ఉపాధి కోసం తన కుమారుడైన పధ్విరాజ్‌ను (26) తీసుకొని మండలంలోని గన్నారం వచ్చారు. గ్రామశివారు నాగేశ్వర్‌రావుకు ఉన్నటువంటి 22 ఎకరాల వ్యవసాయ భూమితో పామాయిల్ సాగు చేస్తున్నాడు. ఉన్నటువంటి వ్యవసాయ భూమిలో బావి ఉండగా (ఓపెన్ వెల్) కొంత మేరా పూడిది. వలస వచ్చిన కూలీలతో శుక్రవారం కూడిక తీయిస్తుండగా మట్టిపెల్ల పధ్విరాజ్ పైన పైన పడింది దాంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడని వివరించారు. చేతికి అందిన కొడుకు కళ్ళముందే విగత జీవిగా మారడంతో మతుని తల్లిదండ్రులు కన్నీరు మునీరుగా విలపిస్తున్నారు.

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు









నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఖిలా వరంగల్ అమరవీరుల స్తూపం వద్ద శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఆరూరి రమేష్, జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా లతో కలిసి ఎమ్మెల్యే నరేందర్ తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం ఆజంజాహి మిల్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన ఆవిర్భావ వేడుకలలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ల సహకారంతో వరంగల్ తూర్పు నియోజకవర్గం విద్య వైద్య రంగాలలో ఎంతో అభివద్ధి సాధిస్తుందన్నారు. తూర్పు కేంద్రంగా 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం, బస్తీ ధవాఖానలు ఏర్పాటు ఏర్పాటు చేసుకున్నామని, పేద వర్గాలకు కూడా నాణ్యమైన విద్య అందించాలని లక్ష్యంతో ఏడు గురుకుల పాఠశాలలు, రెండు డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. రూ.3800 కోట్లతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివద్ధి చేసుకున్నమన్నారు. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరుల కుటుంబాలను, ఉత్తమ సేవలు అందించిన అధికారులను, పాత్రికేయులను, క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. తెలంగాణ గణకీర్తిని చాటి చెప్పేలా వైద్య, ఆరోగ్యశాఖ, పశు సంవర్ధక శాఖ, చిరుధాన్యాలు, వ్యవసాయ, ఇతర రకాల స్టాల్స్ ను ప్రజా ప్రతినిధులు అధికారులు తిలకించారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఛాంబర్ ఆధ్వర్యంలో....

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను శుక్రవారం వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని భవిష్యత్ తరాలు బాగుండాలని, రాష్ట్ర రెండవ రాజధానిగా వరంగల్ పారిశ్రామిక నగరంగా అభివద్ధి చెందాలని అహర్నిశలు కషి చేసిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఫౌండర్ గా, కార్యదర్శిగా బాధ్యత నిర్వహించిన భూపతి కష్ణమూర్తి కి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కనీస గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్ కోశాధికారి అల్లే సంపత్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు కటకం పెంటయ్య, యాదగిరి, ప్రతినిధులు దుగ్యాల గోపాలరావు, కంది రవీందర్ రెడ్డి, పెన్నింటి వెంకట్రావులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శతాబ్ది వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని బాలాజీ నగర్ లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బంగారు తెలంగాణ దిశగా పాలన సాగుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ 14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ సీనియర్ నాయకులు పత్రి సుభాష్, గంధం గోవింద్, తుర్పాటి సారంగపాణి, జంగం రాజు, ఎండి అజాం, చోటు, తదితరులు పాల్గొన్నారు.

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని కమిటీ హాల్ వద్ద జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల కార్యక్రమంలో బిఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్ట నగేష్ లు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్, అభివద్ధి కమిటీ ప్రతినిధులు అడుప మహేష్, కొత్తపల్లి యాదగిరి, ఆర్యూర్ కుమార్, డాక్టర్ రవికుమార్, ఈర్ల రాజు, హరిబాబు, భరత్, సుధీర్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ 19వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో కాశిబుగ్గలో జరిగిన ఆవిర్భావ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన పిసిసి ప్రతినిధి నల్గొండ రమేష్ సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నిలుపుకుంటుందని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల ప్రకాష్, మడిపల్లి కష్ణ, కూరతోట సదానందం, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలోని సబ్బండవర్గాలు పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు అన్నారు. కాశిబుగ్గ జంక్షన్ లో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన వర్ధాల శ్రీరాములు జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిజెపిసీనియర్ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్ బాబు, వన్నాల వెంకటరమణ, గంట రవికుమార్, సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్, కనుకుంట్ల రంజిత్, గడల కుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరు తోపాటు 14 గ్రామాలలో జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయితీ, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయజెండా ఎగురవేసి ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జరిపారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సమ్మయ్య, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సమ్మిరెడ్డి, పోలీసు స్టేషన్ లో ఎస్సై డి.హరిత జాతీయ జెండా ఎగురవేశారు. బారాస ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మరిజె నర్సింహారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చాడ సరిత , వైస్ ఎంపీపీ అంగోత్ సంపత్, వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, కో ఆప్షన్ -మెంబెర్ జానీ,ఎంపీటీసీలు సంధ్య జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో....

మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జుర్రు సంపత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి రాష్ట్ర అవతరణ దినోత్సవం జరిపారు. కార్యక్రమంలో వేలేరు ఉప సర్పంచ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సద్దాంహుస్సేన్, మండల అధ్యక్షులు కత్తి సంపత్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిన్నింటి తిరుపతిరెడ్డి వార్డుమెంబర్ అత్తెన రాజేందర్ ఎస్సీ సెల్ సంపత్. బుచ్చిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, లక్షణ్ నాయక్, బత్తుల రాజయ్య కనిపర్తి సంపత్, కొంరయ్య, మల్లయ్య సంజీవరెడ్డి, యూత్ అధ్యక్షులు అక్కల ప్రశాంత్. శ్రీకాంత్, పాష, రఫి సలీంమాలిక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాలలోని గ్రామ సర్పంచులు, అన్ని పార్టీల శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మర్కాల రజిని, మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపీపీ నిమ్మ కవితా రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ ఒంటేరు రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గోపీనాథ్, స్థానిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జెండా ఎగరవేసి వందన స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మర్కాల రజిని, ఎంపీపీ నిమ్మ కవిత రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయం మేరకు దశాబ్ది ఉత్సవాలను ఈనెల రెండు నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో జోహార్ రెడ్డి, ఎంపీటీసీలు రోండీ రాజు యాదవ్, కొలిపాక వనమాల, బొడ్డు శోభ, లక్క సునీత, ఉప సర్పంచ్ బొడ్డు అరుణ ఇమాన్, నాయకులు గుర్రపు ప్రసాద్, బొడ్డు లెనిన్, మోట్టే యామిని, కొలిపాక లక్ష్మి, గణేష్, మల్లయ్య ఏలియా, ప్రవీణ్, మాలోతు దస్రు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నవ వసంతాలు పూర్తి చేసుకున్న ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ప్రత్యేక రాష్ట్రం కొరకు 45 సంవత్సరాల తెలంగాణ ప్రజల నిర్విరామ కషిని గమనించి వారి స్వప్నిక కలను నెరవేర్చిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ కార్యదర్శి మార్నేని వెంకటేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేటే చిరంజీవి, మండల అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి రహీంపాషా, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గ్యాదరి భాస్కర్ , మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమలాకర్ రెడ్డి , కట్కూరి బాబు, గడ్డం శ్రీనివాస్, గడ్డం రమేష్, మండల యూత్ నాయకులు బోమ్మినేని రాకేష్‌రెడ్డి, బండి రమేష్, దోమకొండ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు జాతీయ జెండా, భారత రాష్ట్ర సమితి పార్టీ పతాకాన్ని ఎగురవేసి అంగరంగ వైభవంగా అవతరణ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు సొసైటీ డైరెక్టర్లు, వార్డ్ సభ్యులు, ఆలయ డైరెక్టర్లు, మండల కమిటీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నేతలు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

ఉడుత గూడెం నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు, ఉపాధ్యాయురాలు ఉమాదేవి, గ్రామ సర్పంచ్ బరిగెల ఆరోగ్యం, ఎస్ఎంసి చైర్మన్ తాటికాయల శీను, కిరణ్ కుమార్, రవీందర్, ప్రణీత, మమత, సమత ,రాధిక ఆరోగ్య ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దామెర : మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లోనూ, ప్రభుత్వ పాఠశాల ల యందు మండల కేంద్రంలోని ఎంపీడీఎ, ఎంఆర్ఓ ఆఫీసులలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో మండల పార్టీ అధ్యక్షుడు మన్యం ప్రకాష్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ ఇచ్చిన యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పోలెపాక శ్రీనివాస్, జక్కుల ఇందిరా, రజనీకర్‌రెడ్డి, శనిగరం కళా సుధాకర్, గొల్లపల్లి రవి, భిక్షపతి, రాస మల్ల కిరణ్, దామెర శంకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

సుబేదారి : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీఎన్‌జీవోస్ భవన్‌లో హనుమకొండ జిల్లా టీఎన్‌జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ జాతీయ పతాకావిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగులకు, ప్రజలందరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో టీఎన్‌జీవోస్ యూనియన్ పెద్దన్న పాత్ర పోషించిందని పేర్కొంటూ అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధిలో కూడా దేశం లోనే అగ్రభాగాన నిలుపుటలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చెరవేయుటలో ఉద్యోగులు ముందు వరుసలో నిలిచారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివద్ధికి కషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు టీఎన్‌జీవోస్ యూనియన్ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్‌లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగులు పోషించిన పాత్ర మరువలేనిదని పేర్కొంటూ ఉద్యమానికి వరంగల్ జిల్లా ఉద్యోగులు అందించిన బాసట మిగతా జిల్లాలకు ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అమరవీరుల కీర్తికి గుర్తుగా ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్వర్యంలో నిర్మితమైన కీర్తి స్థూపం తెలంగాణ రాష్ట్ర అవిర్భావం రోజు ప్రారంభించుకోవడం, ఆవిష్కరణ ఘట్టాలు ఉద్యోగులు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు శ్యామ్ సుందర్, భూక్యా రామునాయక్, లక్ష్మిప్రసాద్, సలీం, రాజమౌళి, సురేష్, చీకటి శ్రీనివాస్, రాజీవ్, పైడి రాజు, అనూప్, ప్రణయ్, పథ్వి, సుధాకర్, రియాజ్, పరశురాములు, యాకూబ్ అలీ, మిస్బా, రమేష్ పాల్గొన్నారు

తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్.. దోచుకుంటున్నది బీఆర్ఎస్

ఆత్మకూరు : సబ్బండ వర్గాల పోరాటాలను గుర్తించి నాలుగున్నర కోట్ల ప్రజలు అభివద్ధి చెందడం కోసం కాంగ్రెస్ పార్టీ యువత ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ రాష్ట్రం మొత్తం కేసీఆర్ కుటుంబంలో బందీ అయిపోయిందని వనరులను దోచుకుంటున్నారని జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆరోపించారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావం దినోత్సవ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేసి ప్రజలకు, రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోరిక మేరకు ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. మాయమాటలు చెప్పి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, 12 వందల మంది అమరుల త్యాగాలను గుర్తించకపోవడం సిగ్గుచేటన్నారు. యువత ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేస్తే రాష్ట్రం వచ్చిందన్నారు. అధికారంలోకి రాగానే ఇంటి ఇంటికి ఉద్యోగం, ఉపాధి కల్పిస్తామని అలాగే నిధులు కేటాయించి తెలంగాణను ఆదర్శంగా అభివద్ధి చేస్తామని మాయ మాటలను నమ్మి ఓట్లు వేస్తే అందలం ఎక్కినా బీఆర్ఎస్ ప్రభుత్వం యువతను, మహిళలను, రైతులను మోసం చేస్తూ ప్రభుత్వ భూములను నిరుపేదలకు పంచకుండా దోచుకుంటున్నారని అయన మండిపడ్డారు. తెలంగాణ అభివద్ధి సాధించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. నాడు వైఎస్ఆర్ తెలంగాణ ప్రజలకోసం ఉచిత కరెంటు, ఉద్యోగాలు, మహిళలకు వడ్డీ లేని ఋణాలతోపాటు అనేక సంక్షేమ పథకాలు అందించామన్నారు. 9 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ చేస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేవ ్కానీ కల్వకుంట్ల కుటుంబానికి ఉద్యోగాలు పొంది దోచుకొని దాచుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు, సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, మత్స్య శాఖ చైర్మన్ భయ్యా తిరుపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బయ్య కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి అల్వాల రవి, వార్డ్ మెంబర్‌లు కాడబోయిన రవి, గుండెబోయిన శ్యామ్, యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజారి రాము, మండల కార్యదర్శి కుక్కల రఘు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

నడికుడ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నడికూడ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మహేందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, గ్రామాలలోని గ్రామపంచాయతీలలో గ్రామ సర్పంచులు జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, వివిధ గ్రామాలలో గ్రామ సర్పంచులు తిప్పర్తి సాంబశివరెడ్డి, పాలకుర్తి సదానందం, సరిత రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, బొట్ల సంధ్యా రవి, గూడెం కష్ణమూర్తి, పెండ్లి రాజు, మేకల రమేష్, శ్రీలత రవీందర్, సతీష్, ఉమా సదానందం, ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోనియాగాంధీకి పాలాభిషేకం

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ రుణాన్ని తీర్చడానికి నడికూడ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండాను ఎగురవేసి జెండా ఆవిష్కరించారు. అనంతరం తల్లి సోనియామ్మ చిత్రపటానికి పాలభిషేకం చేసారు. ఈ సందర్భంగా నడికూడ మండలం అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ 60 ఏళ్ళ తెలంగాణ ప్రధాత, తెలంగాణ తల్లి సోనియా గాంధీకి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మలహల్ రావు, బొగం కమల, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, తాళ్ల నవీన్, వనపర్తి నవీన్, శనిగరం సాంబయ్య, కొమ్ము రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం కుమార్ స్వామి, కోడెపాక ప్రశాంత్, దాసరి లక్ష్మి, పెండ్లి లింగారెడ్డి, భైరపాక భద్రయ్య, విజేందర్, నాగుల వినయ్, మారం రవీందర్‌రెడ్డి, నేరల్ల అరుణ్, రవీందర్ గౌడ్, దేవ్ రమేష్, సీనియర్ నాయకులు పెద్ద బోయిన రవి, కోడెపాక ఐలయ్య,ముంజ విజేందర్, తిప్పర్తి తిరుపతి రెడ్డి, రావుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ

కాజీపేట : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ భవన్ నుండి కాజీపేట చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వ హించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు నిధులు నియామకాల కోరకు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్య మాలు చేసిన సందర్భంలో 1200 మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకు న్నారని, విద్యార్థుల ఆత్మ బలిదానాలు వెంటనే ఆపాలని కన్నతల్లిలా చలించి పోయిన సోనియా గాంధీ వెంటనే కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పార్టీ లేకున్నా తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగిందన్నారు. 9 సంవత్సరాలు గడిచిన అధికా రంలో ఉండి రాష్ట్ర విద్యార్థులను, నిరుద్యోగులు, రైతులు, కార్మికులు, కర్షకులు, మహిళల, దళితులను, మైనార్టీలను మభ్యపెట్టి మోసం చేసి ఒకే కుటుంబం రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ పార్లమెంట్ ఇంచార్జ్ సంధ్య రాణి, పరకాల నియోజకవర్గం కోఆర్డినేటర్ ఇనుగాల వెంకట్రా మిరెడ్డి, మహమ్మద్ అంకూస్, సమత రాజు, ఇప్ప శ్రీకాంత్, సంఘాల ప్రశాంత్, నాగపురి లలిత, డివిజ న్ అధ్యక్షులు షేక్ అజ్గర్, సంతోష్ గరిగే శివ, మధు,రంగు సుధీర్, మహమ్మద్ రహమతుల్లా, బొలికొండ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను మండల పరిధిలోని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చలమల్ల రాజు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు, బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పీఏసీఎస్ కార్యాల యంలో చైర్మన్ కుసుమశరత్, పీహెచ్‌సీలోవైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రభుత్వ, ప్రైవే టు పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. తెలంగాణ గొప్పతనాన్ని కొనియాడుతూ ఉద్యమంలో పాల్గొని అమరులైన వారికి నివాళులర్పించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, సీనియర్ నాయకులు బలిజే నరసింహారాములు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆత్మ బలిదానం చేసుకున్న విద్యార్థులకు నివాళులర్పించారు.























లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కొయ్యూర్ ఎస్ఐ నరేశ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈ నెల10న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జెఏప్ సిఎం జిల్లా కోర్టులో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ శుక్రవారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. ప్రశాంతమైన జీవనం గడిపేందుకు కక్షిదారులు రాజీకాదగ్గ కేసులు ఏమైన ఉంటే లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని సూచించారు. యాక్సిడెంట్, తగాదా, చీటింగ్, చీట్స్ పండ్,భూతగాద కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు రాజీ కుదుర్చుకుని కేసులు క్లోజ్ చేసుకోవచ్చని వెల్లడించారు.పిర్యాదు దారులు, నేరస్తులు ఇద్దరు ఆధార్ కార్డులతో కోర్టుకు రావాలని కోరారు.

పదవ తరగతి ర్యాంకు సాధించిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ-గణపురం



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగ జడ్పీహెచ్ఎస్ స్కూల్ పదవ తరగతి పరీక్షల్లో ర్యాంకు సాధించిన విద్యార్థి మామిడి మౌనిక శాలువాలతో సన్మానించి అభినందించి 2000 రూపాయలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి. సీతారాంపూర్ సర్పంచ్ రామచభద్రయ్య , కొండాపూర్ సర్పంచ్ మామిడి రవి, మాజీ సర్పంచ్ గంధం ఓదాకర్ కొండాపూర్ ఉపసర్పంచ్ కొత్తపెల్లి కుమార్ స్వామి. మరియు టీచర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అనుమతుల్లేని ప్రయివేట్ ఆస్పత్రులు మూసివేయాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



అనుమతి లేని ప్రైవేట్ ఆసుపత్రులను మూసివేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరాంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో 17 ప్రయివేట్ హస్పటల్స్‌కి మాత్రమే అనుమతులు ఉన్నాయన్నారు. మిగిలిన ఏ హస్పిటల్‌కి లేవని అనారోగ్యంతో ప్రయివేట్ హస్పిటల్‌కి వెళ్తే టెస్టుల పేరుతో హైడోస్ మెడిసిన్, సెలైన్స్ ఇస్తూ అధిక ఫీజుల దోపిడీ చేస్తూ యం సి ఐ నిబంధనలను తుంగలో తొక్కి పేదల రక్త మాంసాల్ని పీల్చుకతింటున్నార ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రైవేట్ ఆస్పత్రులను మూసివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భౌతిక పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హకీమ్, శేఖర్ ,కవిత, నీలిమ, రజిత ,సునీత, జ్ఞానేశ్వరి, శతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తరలింపునకు లారీలను కేటాయించాలి

తహసీల్దార్‌కు బీఆర్ఎస్ వినతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తరలించడానికి లారీలను కేటాయించాలని మండల బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మండల తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు పెట్టి రోజులు గడుస్తున్నా లారీలను అలర్ట్ చేయకపోవడంతో ధాన్యం బస్తాలు కళాల్లోనే ఉండటం ద్వారా రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి సమస్య భవిష్యత్తులో పునరావతం కాకుండా,రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారుల్లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి,పిఏసిఎస్ ఛైర్మెన్ మల్క ప్రకాష్ రావు, ఎంపిటిసి సభ్యులు రావుల కల్పన మొగిలి,పిఏసిఎస్ డైరెక్టర్ మల్క రాజేశ్వర్ రావు,మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ దెవర్నేని రాజేశ్వర్ రావు, సర్పంచ్‌లు సత్య నారాయణ, విజయ నాగేశ్వర్ రావు, నాయకులు బూడిద మల్లేష్, సాంబయ్య గౌడ్, మధుసూదన్ రావు, నార రమేష్, లక్ష్మణ్, నార సమ్మయ్య, రాజయ్య పాల్గొన్నారు.

ఉపాధి పనులు,నర్సరీలను ఏపీఓ పరిశీలన

నవతెలంగాణ-మల్హర్‌రావు



జాతీయ గ్రామీణ ఉపాది హామీలో భాగంగా గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఉపాధి ఏపీఓ గిరి హరీష్ సిబ్బందితో కలిసి ఎడ్లపల్లి గ్రామంలో కూలీలు చేస్తున్న పని ప్రదేశాలను, నర్సరీలను పరిశీలించి పర్యవేక్షణ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కూలీలు ముఖ్యంగా షిప్ గ్రేడింగ్, చెరువు పూడికతీత, ఖండింత కందకాలు,అడవుల్లో బంటాలు పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమత్ సరోవర్‌లో భాగంగా కొత్తగా నిర్మాణం చేపట్టిన నీటి కుంటను పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతరం కూలీల హాజరును తనిఖీ చేశారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు జోరుగా కొనసాగుతున్నాయని, మొత్తం కూలీలు 2,982 మంది పనులకు వెల్లుతున్నారని చెప్పారు. కూలీలకు రోజు ప్రభుత్వం అందించే రూ.272 కూలి రావాలంటే ప్రతి కూలి కొలతల ప్రకారం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది,కూలీలు పాల్గొన్నారు.

సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చిట్యాల



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతి ఆధ్వర్యంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని సోనియాగాంధీ నేతత్వంలో నాడు తెలంగాణ ప్రాంత యువకుల ఆత్మబలిదానాలను చూసి చలించిపోయి రాష్ట్ర ఏర్పాటును ప్రకటించి తెలంగాణకు ఎంతో మేలు చేశారని అన్నారు. పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రవిభజన బిల్లును ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తూ పేద బడుగు బలహీన వర్గాలపై అధిక భారాలు మోపుతూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని అన్నారు. రాష్ట్రంలో దోచుకుంటూ అమాయక పేద ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలను అణగదొక్కుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నియంతృత్వ పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లా నాయకులు మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నందరాజు, సర్పంచులు ఎంపీటీసీలు గజ్జి రవి, దొబ్బెట అనిల్, సీనియర్ నాయకులు దొడ్డి కిష్టయ్య, చిలకల రాయకుమురు, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్క, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వారోత్సవాలను విజయవంతం చేయండి

విద్యుత్ ఏడిఈ శ్రీనివాస్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



విద్యుత్ వారోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 5న జిల్లా కేంద్రంలో నిర్వహించే విద్యుత్ వారోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏడిఈ శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని విద్యుత్ అధికారులు రైతులు వినియోగదారులు అధిక సంఖ్యలో హాజరై విద్యుత్ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే రమణారెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఏఈ ప్రమోద్, సబ్ ఇంజనీర్ హరీష్, ఫోర్ మెన్ యాదగిరి, లైన్ మెన్‌లు రాజేందర్, శ్రీనివాస్, రఘు, కొమురయ్య, సిబ్బంది సంపత్‌రావు, శ్రీనివాస్, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి మండల అధ్యక్షుడిగా నెరుపటి అశోక్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఎమ్మార్పీఎస్ టీఎస్ భూపాలపల్లిమండల అధ్యక్షులుగా నెరుపటి అశోక్ మాదిగ నియామకమయ్యారు. ప్రధాన కార్యదర్శి పసుల కుమార్ ను నియమించినట్లు దళిత రత్న,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేదాసి మోహన్ ప్రకటించారు శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి 10 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు వర్గీకరణ చేయకపోవడం వివక్షతే అని దుయ్యాబట్టారు. కాబట్టి బీజేపీని ఎట్టి పరిస్థితుల్లో గ్రామాల్లో తిరగనివ్వకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 30న హైదరాబాద్‌లో జరిగే మేమెంతో మాకంత మాదిగలకు జనాభా ప్రాతిపదికనా తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు 13 ఎమ్మెల్యే రెండు ఎంపీ, స్థానాలను కేటాయించాలని డిమాండ్‌తో జరిగే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఎన్నికైన మండల అధ్యక్షులు నెరుపటి అశోక్ మాదిగ మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాధాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు నమిండ్ల చిన్నసామి, రాష్ట్ర కార్యదర్శి శాస్త్రుల తిరుపతి మాదిగ, జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య, జయశంకర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ ,వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి కొమ్ముల బిక్షపతి, ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య , ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఊట్ల మోహన్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్,పుల్ల సతీష్, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్, జిల్లా సీనియర్ నాయకులు కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

సేవతో జనాలకు చేయూత

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



అంబలితో జనాల దాహార్తిని తీరుస్తూ తనకు తోచిన రీతిలో సహాయం అందిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలు స్తున్నాడు ఓ యువకుడు.పర్లపల్లి గ్రామానికి చెందిన రత్న భాస్కర్ అనే యువకుడు ఇటీవలే డిగ్రీ పూర్తి చేశాడు. సామాజిక సేవా చేయాలనే లక్ష్యంతో మానవతా దక్పథంతో వేసవికాలంలో మండలంలోని ఇరవై గ్రామాల్లో ప్రతి రోజు ఒక గ్రామానికి వెల్లి జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో, బస్టాండ్ కూడలి వద్ద ఉచితంగా జనాలకు అంబలి అందిస్తూ జనాల దాహార్తిని తీరుస్తున్నాడు.సుదూర ప్రాంతాలకు వెళ్లే వారు అంబలి త్రాగి హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండువేసవిలో అంబలి ఉచితంగా పంపిణీ చేసి దాహం తీరుస్తున్న భాస్కర్ ను ప్రజలు అభినందిస్తున్నారు.

ఎమ్మెల్యే దనసరి సీతక్క పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యులు కొత్తపల్లి ప్రసాదరావు తల్లి కొత్తపల్లి పద్మావతి, భాండావత్ కవిత, దుంపెల్లి గూడెం గ్రామానికి చెందిన వెన్నంపల్లి నర్సమ్మ గ్రామ ఉపాధ్యక్షులు కట్ల జనార్ధన్‌రెడ్డి తండ్రి కట్ల వెంకట్ రెడ్డి కొద్ది రోజుల క్రితం మరణించారు. వారి కుటుంబాలను ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క శుక్రవారం పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆకుతోట చంద్రమౌళి, చింతనిప్పుల బిక్షపతి, వంగ రవి యాదవ్, గుండబోయిన అనిల్ యాదవ్, పాలడుగు వెంకటకష్ణ, సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, సూడి సత్తిరెడ్డి, సామ చిట్టిబాబు, బొల్లు కుమార్, మూడ్ ప్రతాప్, సామ నరేందర్ రెడ్డి, లక్ష్మణ్, కట్ల జనార్ధన్ రెడ్డి, నన్నెబొయిన సోమయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

యువైఏప్ఐ రాష్ట్ర అధ్యక్షుడు బాపు యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని తాడిచెర్ల, మల్లారం, కొండంపేట,కేశారంపల్లి, వళ్ళెంకుంట గ్రామాల్లో యధేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణాను సంబంధించిన రెవెన్యూ, పోలీస్, అటవీశాఖ, మైనింగ్‌శాఖ అధికారులు అరికట్టాలని యువైఏప్ఐ (బారత ఐక్య యువజన సమైక్య) రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ శుక్రవారం ఒకప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అభివద్ధి పేరుతో అక్రమంగా దళారులు రాత్రివేళల్లో ఇసుకను తోడేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని చెప్పారు. మానేరు,చిన్న వాగుల్లో ఇసుకను అడ్డుఅడుపు లేకుండా తోడేస్తే భవిష్యత్ లో ప్రజలకు సాగు, తాగునీటికి సమస్యలు తలెత్తే ప్రమాదం పొంచి ఉందన్నారు. అధికారుల నుంచి ఒకటి, రెండు ట్రాక్టర్ల అనుమతులు తీసుకొని పదుల సంఖ్యలో తరలిస్తు పట్టణాలకు లారీల ద్వారా తరలిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజల ఇళ్లకు, ప్రభుత్వ అభివద్ధి పనులకు ఇసుకను తరలిస్తే తాము వ్యతిరేకం కాదనీ, రాత్రివేళల్లో ఎలాంటి అనుమతులు లేకుండా జీరో దందా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన హెచ్చరించారు.

బహుజన తెలంగాణ కాదు, ఇది దొరల తెలంగాణ

బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నం మోహన్ కుమార్

నవతెలంగాణ- ములుగు

బహుజన తెలంగాణ కాదు, ఇది దొరల తెలంగాణ అని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నం మోహన్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో, అధికార పార్టీ లోపాలు కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తుందని, 100 కోట్ల ప్రజా ధనాన్ని వినియోగించి ప్రచారం చేస్తున్నారని అన్నారు. జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో, తమ జనాభా కు అనుగుణంగా ప్రాతినిధ్యం లేదని ఆవేదన చెందారు. తెలంగాణ లో బహుజన రాజ్యం స్థాపనకు మాత్రమే, నాడు బీఎస్పీ చీఫ్ కుమారి మాయావతి, 36 మంది ఎంపి లతో మొట్టమొదట మద్దతు తెలిపారని, కానీ నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీసం కుల గణన చేయకుండా, బీసీ లకు రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వడం లేదన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, తెలంగాణలో బిసీ లకు 60 నుంచి 70 సీట్లు బీసీలకు కేటాయిస్తానని, హామీ ఇచ్చారు అనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలు కష్టాలతో ప్రజలు కన్నీరు పెడుతుంటే, 100 కోట్ల తో ఉత్సవాలు నిర్వహిస్తూ, వైఫల్యాలు కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు శనిగరపు నరేష్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి , మనం కోరుకున్న తెలంగాణ ఇది కాదని వాపోయారు. బీఎస్పీ ములుగు మండలం అధ్యక్షులు చాగంటి రమేష్, నియోజక వర్గ నాయకులు జన్ను శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు రఘువీర్, నాయకులు ప్రభాకర్, బివీఫ్ జిల్లా నాయకులు స్టాలిన్, నాయకులు సాంబయ్య, సంజీవ, కాకి శ్రీనివాస్ తడితరులు ఉన్నారు.

వైఫల్యాలను కప్పిపు చ్చుకోవడానికే దశాబ్ది ఉత్సవాలు : బీఎస్పీ

నవతెలంగాణ-మంగపేట

బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను కప్పిపుచ్చునేందుకే తెలంగాణ దశబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనం వృదా చేస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ ములుగు అసెంబ్లీ ప్రసిడెంట్ ఎంపెల్లి వీరస్వామి ఆరోపించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో బహుజన ప్రజలు ప్రాణ త్యాగం చేస్తే చలించిపోయిన బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయవతి 36 మంది ఎంపీలతో తెలంగాణ బిల్లుకు మద్దతు తెలపిందని గుర్తు చేశారు. నాడు కొట్లాడి తెచ్చుకున్నా తెలంగాణ నేడు దొరల పాలయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.దొరల గడీలో బంధీ అయిన తెలంగాణను రక్షించుకునేందుకు ప్రజలు మరో తెలంగాణ పోరాటానికి సిద్ధం కావాలని వీరస్వామి పిలుపునిచ్చారు. ములుగు అసెంబ్లీ ప్రధానకార్యదర్శి జై భీమ్ రామ్మోహన్, ములుగు జిల్లా మహిళా కన్వీనర్ గుంటపూడి తిరుమల, మండల నాయకులు గుళ్లగట్టు విజయరావు పాల్గొన్నారు.

సమానత్వం కోసం పోరాటాలు : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-చిట్యాల

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మహిళలకు సామాజిక రంగాల్లో సామాజిక రాజకీయ ఆర్థిక సమానత్వం కోసం ఎమ్మార్పీఎస్ అనునిత్యం పోరాటం చేస్తుందని ఎమ్మెస్పీ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి కన్వీనర్ గట్ల రాజన్న అన్నారు మండల అధ్యక్షులు నేరెళ్ల ఓదెలు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంఎస్పి ,ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జూన్ 4న జరిగే ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని అన్నారు. రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణను సాధించి పెట్టాలనే లక్ష్యంతో సామాజిక ఉద్యమాలను నడుపుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు సకల సామాజిక రంగాల్లో ఎంత జనాభా ఉందో అంత వాటా అనే నినాదంతో మహాజన సోషలిస్ట్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం వంద రోజుల్లో షెడ్యూల్ కులాల ఏబిసిడి వర్గీకరణ ను సాధించి పెడతామని హామీ ఇచ్చి మోసగించందన్నారు. వరంగల్ జిల్లాలో జరిగే మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చిట్యాల మండల ఇన్చార్జ్ దోర్నాల రాజేందర్ ఎం ఎస్ పి యువసేన జిల్లా నాయకులు మంద తిరుపతి మండల కన్వీనర్ నేరెళ్ల ఓదెలు నవాబుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ఎలుకటి రాజు ప్రధాన కార్యదర్శి కలికోట సారయ్య ఈసంపల్లి రాములు నేరెళ్ల రవి మట్టివాడ రమేష్ మొలుగూరి వంశీ చెరుపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

హలో మాదిగ....చలో హనుమకొండ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధనకై ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ నెల 4న జరగబోయే మాదిగల ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను మాదిగ మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రభాకర్ మాదిగ ఇందారపు వెంకటేశ్వర్లు మాదిగ,బీరినేని రాజయ్య మాదిగ,ఇందారపు శ్రీకాంత్ మాదిగ, జంగం పోచయ్య మాదిగ,కుంటాల రాకేష్ మాదిగ, చరణ్ మాదిగ, విష్ణు మాదిగ పాల్గొన్నారు.

బిజెపి ఆర్థికసాయం

నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలోని అడవిరంగాపూర్ గ్రామపంచాయతీ పరిధి వెంకటేశ్వర్ల పల్లికి చెందిన మడికొండ రమేష్ పెంకుటిల్లు శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి దగ్ధమైంది. ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు సాయంగా స్థానిక ఎస్సై తాజుద్దీన్ చేతుల మీదుగా అందించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను విన్నవించారు. బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గువ్వ సాంబయ్య, బిజెపి నాయకులు తంగళ్ళపల్లి శ్రీధర్ ,భూక్య సమ్మయ్య, కళ్లెం సమ్మయ్య, ఎర్రయ్య, కొమురయ్య, ఖమ్మం రాజు తదితరులున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు.ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో తాడ్వాయి మండలం లోని నర్సాపూర్ గ్రామ ఎంపీటీసీ నాలి సుమలత - రమేష్‌తో పాటు ఇప్ప నాగేశ్వర్ రావు లు కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణ లో అధికారం లోకి రావడం ఖాయం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్,ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి బండి శ్రీనివాస్, నల్లెల భరత్ కుమార్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ ముజఫర్,తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్,జిల్లా నాయకులు ఆరెం లచ్చు పటేల్,సహకార సంఘం ఛైర్మన్ బొక్క సత్తి రెడ్డి, ములుగు పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ చక్రపు శ్రీను,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు,మాజీ ఎంపీటీసీ యాప మోహన్ రావు,గంట సాయి రెడ్డి,సర్పంచ్ మంకిడి నర్సింహ స్వామి,రాజు,ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి,మండల ఉపాధ్యక్షులు అర్షం రఘు,తో పాటు తదితరులు ఉన్నారు.

క్రియాశీల యువతకు పార్టీలో ప్రముఖ స్థానం

జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

నవతెలంగాణ-ములుగు

రానున్న ఎన్నికల విజయభేరిలో భాగంగా ములుగు జిల్లాలోని క్రియాశీల యువతకు ప్రముఖ స్థానం కల్పిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్‌చార్జి, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ నూతన నిర్ణయాలకు శ్రీకారంలో భాగంగా ప్రస్తుతం జిల్లాలోని అన్ని మండలాలలో ఉండబడిన మండల యువజన విభాగ కార్యవర్గాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన మండల యువజన కార్యవర్గాలను త్వరలో ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలో పార్టీ కోసం పూర్తి సమయం కేటాయించి ఎన్నికల వ్యూహరచనలో తనతో పాలుపంచుకునే యువతకు ప్రముఖ ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు.అది త్వరలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యవర్గం పూర్తిస్థాయిలో ప్రకటించి వారిచే ప్రమాణస్వీకారం కూడా చేయించనున్నట్లు ప్రకటించారు.

పూర్ణచందర్‌కు పలువురి పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల పరిధి బీఆర్ఎస్ చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు నామ్ పూర్ణచందర్ మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ శుక్రవారం ఆస్పత్రిలో చేరారు. గత రెండు రోజులుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న పూర్ణచందర్ ములుగులో చూపించుకోగా అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ముత్యం కిడ్నీ సెంటర్ లో అడ్మిట్ అయ్యారు. కాగా శనివారం పూర్ణచందర్ కిడ్నీలకు శస్త్ర చికిత్స చేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైనప్పటి నుండి పూర్ణచందర్ క్రియాశీలకంగా రాణిస్తూ తనదైన శైలిలో పార్టీ బలోపేతానికి కషి చేశారు. కాగా అనారోగ్యం పాడిన పడిన పూర్ణచందర్ ను చల్వాయి గ్రామానికి చెందిన మోడల్ పాఠశాల చైర్మన్ రేణుల సంతోష్ ఆ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బైకానీ ఓదెలు మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సత్తుపల్లి పరామర్శించి త్వరలోనే కోలుకుంటారని ధైర్యం చెప్పారు. పూర్తిస్థాయిలో త్వరలోనే కోలుకొని తిరిగి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి పూర్వం మాదిరిగానే పని చేస్తారని గ్రామస్తులు ఆశిస్తున్నారు.

నామమాత్రంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

దశాబ్ది ఉత్సవాల పట్ల ఆసక్తి చూపని ప్రజలు
అధికారులు కార్యాలయాల్లో, పార్టీల నాయకులు గద్దెల వద్ద
జాతీయ జండాలను ఆవిష్కరణ

నవతెలంగాణ-మంగపేట



అట్టహాసంగా జరపాల్సిన తెలంగాణ దశబ్ది, ఆవిర్భావ దినోత్సవాలకు మండల ప్రజలు ఆసక్తి చూపకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, పార్టీల నాయకులు గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలోని తమ పార్టీల గద్దెల వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను నామమాత్రంగా నిర్వహించారు. తెలంగాణ సిద్ధించి తొమ్మిది సంవత్సరాలు గడిచి పదో సంవత్సరంలోకి అడుగిడుతున్న తరుణంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దశబ్ది ఉత్సవాల పేరిట తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను అట్టహాసంగా నిర్వహించాలని పిలుపునిచ్చింది. కార్యక్రమాల విజయవంతానికి రెవిన్యూ, పోలీస్, ఫారెస్టు, వ్యవసాయ, పంచాయతీరాజ్, విద్య, ఇరిగేషన్ వంటి ముఖ్య శాఖల అధికారుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పర్చి 21 రోజుల పాటు జరిగే దశబ్ది ఉత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఐనప్పటికీ జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జండా కార్యక్రమానికి ప్రజలెవరూ హాజరు కాకపోవడంతో కేవలం ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాత్రమే ఆయా గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలోని తమ పార్టీల గద్దెల వద్ద జాతీయ జండాలను ఆవిష్కరించి మమ అనిపించారు. రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వై.శ్రీనివాసులు, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి తుల రవి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై తహర్ బాబా, ఫారెస్టు రేంజి కార్యాలయంలో రేజంర్ షకీల్ పాషా, రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ తోట రమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గూల్ల వెంకటయ్య, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ ఎన్.చేరాలు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో లకావత్ రాజేష్ కుమార్, ఐకెపీ కార్యాలయంలో ఏపీఓ అప్పారావు, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈఈ ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల లో వైద్యుడు నరేష్ లు జాతీయ జండాలను ఆవిష్కరించి ఉత్సవాలను నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ విజయవంతం చేద్దాం

కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు నరేందర్

నవతెలంగాణ-మంగపేట

ఈ నెల 18 నుండి జరిగే రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షుడు మురుకుట్ల నరేందర్ యువతకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని తిమ్మంపేటలో యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. యూత్ డిక్లరేషన్స్ స్ఫూర్తిగా తెలంగాణ యువశక్తిని మేల్కొల్పే దిశగా కాంగ్రెస్ పార్టీ సంచలనాత్మక నిర్ణయం తీసుకుందని పోటీకి సంబంధించిన ఆన్లైన్ ప్రక్రియను మండలంలోని ప్రతి గ్రామంలోని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు వివరిస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన యువత తమ మేధాశక్తిని పరీక్షించుకొని విలువైన బహుమతులు గెలుపొందాలని నరేందర్ పిలుపునిచ్చారు. యూత్ మండల ప్రధానకార్యదర్శి చెట్టుపల్లి ముకుందం, నాయకులు మైప లాలయ్య, బోడ బొర్రయ్య, నగేష్, కిరణ్, నందన్, శివ, చందు, బేత శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

పెరిక కుల సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

జిల్లా సమన్వయ కమిటీ నాయకులు రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఈనెల 4న జరిగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెరిక కుల సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జిల్లా సమన్వయ కమిటీ నాయకులు రామినేని రవీందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర పెరిక కుల సంఘం ఆదేశానుసారం ఈనెల 4న ఉదయం 10 గంటల నుండి మ ధ్యాహ్నం 1గంటవరకు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర చైతన్య మహిళా డిగ్రీ కాలేజి భవనం లో జయశంకర్ భూపాల పల్లి జిల్లా పెరిక కుల ఆత్మీయ సమావేశం ఉంటుందన్నారు ఈ సందర్భంలోనే నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాలలో ఉన్న మన పెరిక కుల పెద్దలు గ్రామ శాఖ, పరపతి సంఘము ముక్యులు అందురు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చలివేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ -మహాముత్తారం



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో లక్కిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అనే యువ నాయకుడు రైతుల దాహాన్ని తీర్చేందుకు నడుం బిగించాడు మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్, ఎంపీటీసీ లక్కిరెడ్డి నరసింహారెడ్డిల ఆదేశాల మేరకు పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద శుక్రవారం చలివేంద్రాలను ఏర్పాటు చేశాడు. మండుతున్న ఎండలకు రైతులు కల్లాల వద్ద ఇబ్బందులు పడుతున్నారని వారి దాహం తీర్చేందుకే చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు లక్కిరెడ్డి ప్రశాంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, అభిమానులు రైతులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ చిత్రపటానికి పాలభిషేకం



నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి జెండావిష్క రించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఎండి అక్బర్ కాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు కటకం అశోక, సీనియర్ నాయకులు యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సేంద్రియ ఎరువులు మేలు చేస్తాయి

నవతెలంగాణ- ములుగు

మారుతున్న జీవన శైలికి గోఆధారిత, ఆర్గానిక్,సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు మానవాళికి మేలు చేస్తాయని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు.

ములుగు మండలం భూపా ల్‌నగర్(పందికుంట) గ్రామానికి చెం దిన ముక్కా రమేష్‌బాబు అనే రైతు అతడి మనువడు రేయాన్ అన్నప్రాసన కార్యక్రమం కోసం వినూత్న రీతిలో సేంద్రియ ఎరువులతో పంటలు పండిద్దాం, అన్నం పడేసే ముందు ఒక్కసారి ఆలోచించండి అనే కొటేషన్ తో జూట్ బ్యాగులు ఇస్తూ అన్న ప్రాసన కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక ఇస్తున్నారు. శుక్రవారం ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తస్లీమా చేతుల మీదుగా జూటు బ్యాగులను ఆవిష్కరించారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో క్రిమి సంహార(పురుగుల మందు) ఎరువులతో పండించిన పంటలతో అనారోగ్యాల బారిన పడుతున్నామని, గోఆధారిత ఆర్గానిక్ సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు మనకెంతో మేలు చేస్తాయని తస్లీమా అన్నారు. వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రైతు రమేష్ బాబును తస్లీమా అభినందించారు.

ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-తాడ్వాయి



మండల కేంద్రంలో శుక్రవారం రోజు జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీపీసీసీ, జిల్లా కాంగ్రెస్ పిలుపు మేరకు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణి చేసారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్, పీఎసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దన్నూరు కొమురయ్యలు మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని ఆంధ్ర రాష్ట్రం లో పార్టీ మనుగడ కోల్పోతుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసిన తల్లి సోనియాగాంధీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు ఋణపడి ఉండాలనీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకోని వచ్చి సోనియాగాంధీకి బహుమతిగా తెలంగాణ ప్రజలు ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రజల కోరికలు నెరవేరాలంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుంది. ఖచ్చితంగా మనం అందరం కృషి చేసి తెలంగాణలో బీఆ ర్ఎస్ పాలనకి చరమగీతం పాడి మన కాంగ్రెస్‌పార్టీ ని అధికారం లోకి తీసుకు రావాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మావోయిస్టుల కుట్ర భగ్నం....

ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మందుగుండు సామాగ్రి స్వాధీనం : జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ -ములుగు

పోలీసులను హతమార్చాలని ఉద్దేశంతో ప్రయత్నిస్తున్న మావోయిస్టులను ములుగు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో మావోల కుట్ర భగ్నమైంది. ములుగు ఎస్పీ గౌస్‌ఆలం శుక్రవారం ములుగులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. జూన్ 1న నిర్వహించిన విజయవంతమైన ఆపరేషన్‌లో వెంకటాపురం పోలీస్ స్టేషన్‌లోని పోలీస్ అధి కారులు ఎస్సై పేరూరు వారి సిబ్బంది, స్పెషల్ పార్టీ, సీఆర్పిఎఫ్ 588 ఎన్ఎ కంపెనీతో కలిసి గుర్తుతెలియని వ్యక్తులు చెలిమెలలో పేలుడు పదార్థాలను అమ ర్చడానికి చేసిన ప్రయత్నాన్ని విజయవంతంగా అడ్డుకున్నారు. ఈ ప్రాంతంలో వెంకటాపురం సర్కిల్ పోలీస్ వారికి జూన్ 1న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఈ ఆపరేషన్ జరిగింది. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో నిషేధిత మావోయిస్టు పార్టీతో సంబంధం కలిగి ఉన్నట్లు అనుమానిస్తున్న సాయుధ వ్యక్తుల గుంపు పేలుడు పదార్థాలను అమర్చే పనిలో నిమగ్నమై ఉం డడాన్ని పోలీసు పార్టీ గమనించింది. పోలీసుల ఉనికిని పసిగట్టిన దుండగులు అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసు బందం యొక్క సత్వర సమన్వయ ప్రయత్నాల కారణంగా, పేలుడు పదార్థాలతో ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. పట్టుబడిన వారి వివరాలు మడిని దేవదేవయ్య తడపాల కమాండర్, పూజారికాంకేర్ గ్రామం. ఊసురు బ్లాక్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రం. చెలిమెల గ్రామం వెంకటాపురం మండలం. కిక్కిడి హుంరా అలియాస్ ఊరడు అలియాస్ మడకం ఊర చైతన్య నాట్య మండలి కమాండర్ పూజారి కాంకేర్ గ్రామం. ఊసురుచౌక్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రం. మడివి దేవా నిషేధిత సీపీఐ మావోయిస్టు గ్రూప్ లో 2009 నుంచి సానుభూతిపరుడిగా చేరి, కాలక్రమేనా అతను తన గ్రా మానికి మావోయిస్ట్ పార్టీ వారు వచ్చిన సమయంలో ఆహారం, ఆశ్రయం, రవాణా సహాయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సమూహానికి మద్దతును అందిం చడంలో చురుకుగా పాల్గొన్నాడు. 2017లో అతను తడలపాల కమాండర్ పదోన్నతి పొందాడు. నిషేధిత పిఐ మావోయిస్టు గ్రూప్ తీవ్రవాదులతో కలిసి అనేక నేర కార్యకలాపాలలో పాల్గొన్నాడు. కిక్కిడి అలియాస్ మడకం ఊర అలియాస్ ఊరడు అలియాస్ హుంర్రా నిషేధిత పిఐ మావోయిస్టు గూప్ భావాజాలంపై ఆకర్షణకు గురై వారి సమూహంతో అనుబంధించబడిన సాంస్కతిక విభాగం అయిన చైతన్య నాట్యమండలి సభ్యునిగా చేరాడు. మావోయిస్టు పార్టీకి ఆతిథ్యం ఇవ్వడం, వారి సమావేశాలకు హాజరు కావడం, పోలీసు పార్టీల కదలికల గురించి. వారికి ఎప్పటికప్పుడు సమాచారం అందించడం ద్వారా వారికి సహాయం అందించాడు. అతని రచనల కారణంగా, అతను చైతన్య నాట్యమండలి కమాండర్‌గా పదోన్నతి పొందాడు. నిషేధించబడిన సీపీఐ మావోయిస్టు గ్రూప్‌తో కలిసి అనేక క్రిమినల్ నేరాలలో చురుకుగా పాల్గొన్నాడు. సుధాకర్ చెలిమెల అటవీ ప్రాంతంలో మడివి దేవా, కిక్కిడి ఊర ఇద్దరికే కూంబింగ్ ఆపరేషన్లలో పోలీసు పార్టీలను లక్ష్యంగా చేసుకునే ఉద్దేశ్యంతో పేలుడు పదార్థాలను అమర్చాలని ఆదేశించారు. ఇందుకోసం అరెస్టయిన వ్యక్తులకు పేలుడు పదార్థాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, సిఐ శివప్రసాద్, సీఆర్పిఎఫ్ ఎస్ఐ వెంకటాపురం తిరుపతిరావు, ఎస్ఐ పేరూరు హరీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో మద్యం దోపిడి

అడ్డగోలుగా వసూలు

ఒక్కో క్వార్టర్ సీసా పై 20 రూపాయల బాదుడు

బెల్ట్ షాపులతో యాజమాన్యానికి కోట్ల ఆదాయం

మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

చేతులెత్తేసిన పోలీస్ శాఖ





నవతెలంగాణ- ఏటూర్‌నాగారం ఐటిడిఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని మద్యం షాపుల్లో మద్యం ధరలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. అడ్డగోలుగా వేల రూపాయలు వసూలు చేస్తూ వైన్స్‌షాపులో యాజమాన్యం కోట్ల రూపాయలను అందిస్తున్నారు. సిండికేట్ నెపంతో బెల్ట్ షాపులపై దందా కొనసాగిస్తూ వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. మొత్తం నాలుగు షాపులకు గాను మూడు షాపులు ఏటూరునాగారం సమీపంలో కొనసాగగా, ఒక షాపును మాత్రం బెల్ట్ షాప్ దంతా....... కోసమే మండలంలోని రామ్‌నగర్ ప్రాంతంలో వైన్స్ యజమాన్యం ఏర్పాటు చేశారు. ఏటూరునాగారంలో ఏర్పాటైన మూడు షాపుల్లో రెండు షాపులను బెల్టు షాపులకు కేటాయించి ఒక షాపును మాత్రమే రిటైల్ గా ఏర్పాటు చేశారు. రాంనగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మద్యం షాపు నుండి మంగపేట మండలానికి సంబంధించిన బెల్ట్ షాపులన్ని ఈ షాపులోనే మద్యాన్ని కొనుగోలు చేస్తున్నారు గతంలో మంగపేట నుండి ఏటూరునాగారం రావడానికి బెల్ట్ షాపు నిర్వాహకులు ఇబ్బందులు పడ్డ విషయాన్ని గుర్తించిన యాజమాన్యం రహస్యంగా మధ్యాహ్నం తరలించేందుకు వారికి ప్రత్యేకంగా రామ్‌నగర్ గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈషాపు నుండి ప్రతిరోజు లక్షల రూపాయల మద్యం మంగపేట మండలానికి చేరుకుంటుంది. ఇక ఎటూరు నాగారంలో ఉన్న రెండు బెల్ట్‌షాపుల నుండి ఈ మండలంలోని అన్ని బెల్ట్ షాపులకు మద్యం పంపిణీ అవుతుంది. మంగపేట, ఏటుర్‌నాగారం మండలాల్లో వాడకొక బెల్ట్‌షాప్ ఏర్పాటు కాగా 80 శాతం మద్యం ఈబెల్ట్ షాపులకే చేరవేస్తున్నారు. రిటైల్ షాపుల్లో దొరకని మద్యం బెల్టు షాపుల్లో దొరుకుతుంది. అంటే వైన్స్ యాజమాన్యం ఎంత అడ్డగోలు వ్యాపారానికి ఒడిగడుతుందో తెలుస్తుంది.

ఒక్కో క్వార్టర్ సీసా పై 20 రూపాయల వసూలు

బెల్ట్ షాపులకు పంపిణీ చేసే మద్యంపై వైన్స్ యాజమాన్యానికి లాభం మూడు పువ్వులు ఆరు కాయలుగా మారింది. రోజుకు లక్షల రూపాయల మద్యం బెల్ట్ షాపుల ద్వారానే అమ్మకాలు జరుగుతున్నాయి. కేవలం ప్రభుత్వం విధించిన ఎమ్మార్పీ ధరల కంటే ఐదు శాతం మాత్రమే వసూలు చేస్తున్నామని యాజమాన్యం ప్రజలను మభ్యపెడుతూ అక్రమ సంపాదనకు ఒడిగట్టారు. వాటాలుగా పెట్టుబడి పెట్టిన యాజమాన్యం ఎవరు పెట్టుబడి ఎక్కువ ఉంటే అతడే రాజు. అతను ఎంత చెబితే అంతకు మద్యాన్ని అమ్మాల్సిందే. ప్రభుత్వం మద్యంపై విధించిన ఎమ్మార్పీ ధరల కంటే షాపుల్లో ఒక్కొక్క క్వార్టర్ సీసాపై అదనంగా 20 రూపాయలు పెంచి అక్రమంగా వసూలు చేస్తున్నారు. దీంతో బెల్ట్ షాపు నిర్వాహకులు తలలు బాదుకుంటున్నారు. ఎవరైనా నిర్వాహకులు యాజమాన్యం నిలదీస్తే అతనికి మద్యాన్ని ఇవ్వడం లేదని తెలిసింది. దాంతో యాజమాన్యం ఎంత చెప్తే అంత పెట్టి షాప్ నిర్వాహకులు కొనుగోలు చేయడం తప్పడం లేదు. ఇక 20 రూపాయలు అదనంగా పెట్టి ఉన్న నిర్వాహకులు వాళ్ళ బెల్టు షాపుల్లో మరో 20 పెంచి విక్రయాలు జరపడంతో మందుబాబుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. పొద్దంతా కాయకష్టం చేసి సంపాదించిన సొమ్ము మందుకే పెట్టడంతో ఇల్లు ఒళ్ళు గుల్లవుతున్నాయని పేద కుటుంబాలు గగ్గోలు పెడుతున్నాయి.

మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

మద్యంపై నిబంధనలు విధించాల్సిన ఎక్సైజ్‌శాఖ అధికారులు వైన్స్ యాజమాన్యానికి మేమున్నాము. మీరుధైర్యంగా అమ్ముకోండి భరోసా ఇవ్వడంతోనే వైన్స్ యాజమాన్యం అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ప్రతిరోజు ప్రతినెలా అక్రమ మద్యంపై నిఘా ఉంచాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు వైన్స్ యాజమాన్యం ప్రతినెలా ఇచ్చే మామూళ్లకు కక్కుర్తి పడడంతో మద్యం ధరలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారుల ముందు నుండి కూడా అక్రమంగా మద్యం మంగపేట మండలానికి తరలిపోతున్న మాకెందుకులే అన్నట్లుగా నిమ్మకునీరెత్తినట్లు ఎక్సైజ్ శాఖ వ్యవహరిస్తుంది. వైన్స్ యాజమాన్యం సలహాలతో గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేస్తున్నారని తెలుస్తున్నది. ఎందుకంటే గుడుంబా వ్యాపారం కొనసాగితే బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు కొనసాగవని వైన్స్ యాజమాన్యం, అధికారులతో కుమ్మక్కై మద్యం వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నాయి.

పోలీసులు ఉన్నా లేనట్లే..!

అవినీతి, అక్రమాలను, అక్రమ వ్యాపారాలను అరికట్టాల్సిన పోలీసులు కూడా చేతులెత్తేయడంతో మండలంలో మద్యం దందా జోరుగా కొనసాగుతుంది. బెల్ట్ షాపులకు వైన్‌షాపుల నుండి మద్యం జోరుగా కొనసాగుతున్న పోలీస్ శాఖ కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తుంది .ఇప్పటికైనా పోలీస్‌శాఖ స్పందించి మద్యం అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని, బెల్ట్ షాపుల్లో పెరిగిన రేట్లు నియంత్రించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

70 సంవత్సరాల స్వరాష్ట్ర కలను నిజం చేసిన తల్లి సోనియా గాంధీ

ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. తొలుతగా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని తెలంగాణ తల్లి సోని యాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి కతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణా ఏర్పడి పదవ సంవ త్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మంథని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ సాయుధ పోరాటంలో పాలుపంచుకున్న వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దేశంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే

కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు

నూతన మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నిక..

నవతెలంగాణ-రేగొండ

వచ్చే అన్ని ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, అందుకు నిదర్శనం కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఫలితాలేనని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య అధ్యక్షతన అన్ని గ్రామాల ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా గండ్ర సత్యనారాయణ రావు, డీసీసీ ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జీఎస్సార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వచ్చే అన్ని ఎన్నికల్లో గెలిచి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని జీఎస్సార్ అన్నారు. అందుకు ఇటీవల విడుదలైన కర్ణాటక ఫలితాలే నిదర్శనమన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలతో రాబోయే రోజుల్లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి 137 ఏళ్ల చరిత్ర ఉందని, ఎంతో మంది త్యాగాలతో కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం తెచ్చిందన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని కూడా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. ఇచ్చిన హామీలను అమలుపరచడంలో పూర్తిగా విఫలం చెందిందని దుయ్యబట్టారు. జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ ప్రజల్లో ఉత్సాహం నింపారని చెప్పారు. రాహుల్ గాంధీ జోడో యాత్రతో దేశంలో మార్పు మొదలైందని పేర్కొన్నారు. అనంతరం మండల నూతన కాంగ్రెస్ కమిటీని గండ్ర సత్యనారాయణ రావు, అయిత ప్రకాష్ రెడ్డిలు కలిసి సం యుక్తంగా ప్రకటించారు.

కాంగ్రెస్ మండల మెయిన్ కమిటీ ఎన్నిక

మండల పార్టీ ప్రెసిడెంట్‌గా యిప్పకాయల నర్సయ్య, వైస్ ప్రెసిడెంట్లుగా కౌడగాని తిరుపతి, గుర్రాల రాజిరెడ్డి, ముప్పు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా నాంసాని రాంబాబు, కోలెపాక సాంబయ్య, పెండేల ఉపేందర్, పత్తి తిరుపతి, కోశాధికారిగా కడారి జనార్ధన్, కార్యవర్గ సభ్యులుగా 37 గ్రామ పంచాయితీల నుండి ఒక్కొక్కరు ఉన్నారు.



యూత్ కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక

మండల యూత్ ప్రెసిడెంట్ గా కనకం రమేష్, వైస్ ప్రెసిడెంట్లుగా దానవేన రాజ, బోల్లారపు భద్రయ్య బొజ్జం శ్రీను, ప్రధాన కార్యదర్శులుగా తుమ్మనపెల్లి ప్రేమాజీ, లక్కర్సు వినయ్, గోనెల కిరణ్, కోశాధికారిగా ముదుతనపెల్లి రాజు, కార్యదర్శులుగా తోట రాజేందర్, కర్రే రాకేష్, ఒన్నాల శ్రీనివాస్, మచ్చిక వేణు, బీసీ సెల్ మండల ప్రెసిడెంట్‌గా పోనుగోటి వీరబ్రహ్మం, కిసాన్ సెల్ మండల ప్రెసిడెంట్‌గా, ఎర్ల మల్లారెడ్డి, ఎస్సీసెల్ మండల ప్రెసిడెంట్‌గా మేకల రవి కుమార్, మహిళా కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్‌గా గంటే శ్యామలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ గుమ్మడి శ్రీదేవి, స్టేట్ ఓబీసీ కో ఆర్డినేటర్ ఒరంగంటి శంకర్, రేగొండ మాజీ ఎంపీపీ తిరుపతిగౌడ్, ముఖ్య నాయకులు గూటోజు కిష్టయ్య, సూరం వీరేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంపటి భువన సుందర్, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మేకల రవికుమార్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శ్యామల, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కనకం రమేష్, ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ బానోత్ రవీందర్, రేగొండ మండల ఉప సర్పంచ్ గండి తిరుపతి గౌడ్, సీనియర్ నాయకుడు బుర్ర కొమురయ్యగౌడ్‌లతో పాటు అన్ని గ్రామాల అధ్యక్షులు, తాజా, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, గ్రామ కమిటీ నాయకులు ఉన్నారు.



ఈనెల 18న జాతీయ లోక్ అదాలత్

అత్యధిక కేసుల పరిష్కారానికి సహకరించాలి

నవతెలంగాణ-ములుగు

ఈనెల 18న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి సహకరించాలని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పీవీపీ లలిత శివజ్యోతి అన్నారు. ములుగు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10న నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పీవీపీ లలితశివజ్యోతి శుక్రవారం బార్ అసోసియేషన్ మెంబర్స్ ములుగు, పోలీస్‌అధికారులు, ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పీవీపీ లలితశివజ్యోతి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థల సూచనల మేరకు ఈనెల 10న ములుగు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి బార్ అసోసియేషన్ మెంబర్స్ ములుగు, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు సహకరించాలని తెలిపారు. రాజీ పడదగు కక్షిదారులకు ఎలా ంటి ఇబ్బందులు కలగకుండా వారిని ఎటువంటి ఒత్తిడిలకు గురి చేయకుండా రాజీమార్గం ద్వారా వారి కేసును పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహా, సూచనల కొరకు అయిననూ న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయ సలహాలు, సూచ నలను పొందగలరని తెలిపారు.ఈకార్యక్రమంలో ములుగు జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ, కార్యదర్శి టి.మాధవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి.రామమోహన్‌రెడ్డి, ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ వేణు గోపాలచారి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మేకల మహేందర్, న్యాయవాదులు ఎం.వినయ్‌కుమార్, ఎం. వెంకటేశ్వర్‌రావు, ఆర్. భిక్షపతి, కె.సునీల్ కుమార్, బి.శ్యామ్ ప్రసాద్, బి.స్వామి దాస్, డి.రామ్‌సింగ్, ఆర్.రాజకుమార్, ఎన్.రవీందం, ఎస్డిపిఓ, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిసిఆర్బి), ఎన్.సుభాష్‌బాబు. డీఎస్పీ రవీందర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్‌కుమార్, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రధాని కావాలని సుదర్శన నర్సింహయాగం

నవతెలంగాణ-కాటారం

తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన ఉద్యమ నేత, సీఎం కేసీఆర్ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ కాటారంలో శుక్రవారం సుదర్శన నరసింహయాగం నిర్వహించారు. కాటారం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం పీఎసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి సతీసమేతంగా ఈ హోమాన్ని జరిపించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగా గణపతి, సుదర్శననరసింహ యాగాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తున్న కేసీఆర్ నిండు నూరేండ్లు ప్రజల ఆశీర్వాదంతో చల్లగా ఉండాలని కోరారు . భవిష్యత్తులో కేసీఆర్ దేశానికి దిశా నిర్దేశం చేస్తారని వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. రైతుబంధు, రైతు బీమా మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండలం ఎంపీపీ ఆరెల్లి దేవక్క, ఎంపీటీసీ బండం రాజమణి, చల్ల జక్కిరెడ్డి, శ్రీలక్ష్మి, రమేష్, నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-రేగొండ

మండలవ్యాప్తంగా శుక్రవారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాల యంలో సర్పంచులు జెండా ఎగు రవేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరు పుకున్నారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహ సిల్దార్ షర్ఫోద్దీన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీకాంత్‌రెడి,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మీ రవి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు రాజేందర్ తెలం గాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జెండా ఎగురవేసి స్వీట్ లు పంపిణీ చేసుకొని సంబురాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో పీఏసీ ఎస్ చెర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీందర్‌రావు, సీనియర్ నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ సుమలత భిక్షపతి, వైస్ చెర్మన్ సామల పాపిరెడ్డి, టౌన్ అధ్యక్షులు కోలేపాక భిక్షపతి, ఎంపీటీసీలు కేశిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, అయిలి శ్రీధర్‌గౌడ్, కొండల్‌రెడ్డి, పగ డాల ఐలయ్య, మండల ప్రధాన కార్యదర్శి పట్టెం శంకర్, పార్టీ అధ్యక్షులు బండి రమేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దాట్ల రాజేందర్, యూత్ నాయకులు చింటూ, అంజి, ముఖ్య కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-టేకుమట్ల

మండల కేంద్రంతో పాటుగా మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వై.రామారావు, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై చల్ల రాజు, మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్య క్షుడు సట్ల రవిగౌడ్, ఆయా గ్రామ పంచాయతీలలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈకార్య క్రమంలో ఎంపీడీవో పనస అనిత, ఎంపీఓ సురేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-వరంగల్

బల్దియా లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవిర్భవ దశాబ్ది దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండాను ఎగురవేసి, వందనం సమర్పిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమర వీరు లకు మేయర్ నివాళులు అర్పిస్తూ ఆనాటి ఉద్యమకారులు, ప్రముఖులకు, పాల్గొన్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. నాటి ఉద్యమ నేత, పోరాట యోధుడు ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం,ప్రజలు కలలు గన్న తెలంగాణ ను సాధించడం జరిగిందన్నారు. గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు కమీషనర్ రూపకల్పన చేశారని, 21 రోజుల పాటు కొనసాగే దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా ప్రతీఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని, ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమాలు కార్పొరేటర్లు క్షేత్ర స్థాయిలో అమలు పరచాలని, బల్దియా తరపున చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను డిజిటల్ తెరల పైన ప్రదర్శించడం జరుగుతుందన్నారు.

ఈనెల 16న నిర్వహించనున్న పట్టణ ప్రగతి కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములై విజయ వంతం చేయాలనిమేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పొరేటర్లు దేవరకొండ విజయ లక్ష్మి, మరుపల్ల రవి, సురేష్ జోషి, పల్లం పద్మ, బస్వరాజు శిరీష, ఈదురు అరుణవిక్టర్, గుండు చందన, ఇమ్మడి లోహిత, జన్ను శిభా రాణి,దివ్యరాణి,ఆవాల రాధిక రెడ్డి తో పాటు అదనపు కమీషనర్‌లు అనిసుర్‌రషీద్, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాటి కల నేడు సాకారం : నన్నపనేని

మట్టెవాడ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ని ర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఖిలా వరంగల్ అమరవీరుల స్థూపంవద్ద శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండాప్రకాష్, ఎంపీపసునూరిదయాకర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్,పెద్ది సుదర్శన్ రెడ్డి, ఆరూరి రమేష్, జెడ్పి చైర్మన్ గండ్ర జ్యోతి, కలెక్టర్ ప్రావీణ్య, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, పోలీసు ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు, నాయకులు హాజరై అమరవీరులకు నివాళులర్పించి ప్రత్యేక రాష్ట్రంకోసం అమరులైన త్యాగధనుల కీర్తిని స్మరించుకున్నారు. తదనంతరం వరంగల్ ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ కాంప్లెక్స్ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకలలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం అమరుల కుటుంబాల కు, పాత్రికేయులకు, ఉత్తమసేవలు అందించిన అధికారులకు, పతకాలు సాధించిన క్రీడాకారులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అందరిని సన్మానించారు. తెలంగాణ సాధించిన ప్రగతితో నియోజకవర్గంలో సైతం రూ.3800కోట్లతో అభివద్ధి జరిగిందని రాబోవు 21 రోజులు తెలంగాణ సాధించిన ఘనతను ఘనంగా చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అన్ని శాఖల ప్రభుత్వ యంత్రాంగతో పాటు కార్పొరేటర్లు, నాయకులు హాజరయ్యారు.

నగర అభివృద్ధిలో కుడా కీలక భూమిక

కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్

హనుమకొండ : విప్లవాత్మక పాలకుడు సీఎం కేసీఆర్ అని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. కుడాకార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఆయన జెండాను ఎగర వేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సర్, కాళోజినారాయణరావు, అమరుల ఆశయాల మేరకే తెలంగాణలో పాలన కొనసాగుతోందని తెలిపారు. స్వపరిపాలనలో అభివృద్ధిపథంలో ఓరుగల్లు జిల్లా పయనిస్తోందని తెలిపారు. నీళ్లు వచ్చాయి పంటలు నిండుగా పండుతున్నాయని, నిధులు వచ్చాయి రాష్ట్రఅభివృద్ధి కనబడుతుందని, నియామకాలు జరుగుతున్నాయి మన పిల్లలకు కొలువులు వస్తున్నాయని వివరించారు. తెలంగాణ అభివృద్ధిలో ఉద్యోగుల భాగం కీలకమైనదని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఓ అజిత్‌రెడ్డి, ఈఈ బీమ్ రావు, సెక్రెటరీ మురళీధర్ రావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జయశంకర్ సారుకు ఆదరణ కరువు

పూలదండకు సైతం నోచుకోని సారు విగ్రహాలు

తెలంగాణ ఆత్మ గౌరవాన్ని వంచించిన పార్టీ శ్రేణులు

వలస నాయకులతో ఉద్యమకారులకు మొండిచేయి

నవతెలంగాణ-ఆత్మకూరు



తెలంగాణ ఉద్యమానికి పురుడుపోసిన మహనీయుడు.. తెలంగాణ జాతిపిత.. సిద్ధాంత కర్త కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఆదరణ కరువైంది. శుక్రవారం మండల వ్యాప్తంగా బీఆర్ఎస్‌శ్రేణులు హంగు ఆర్భాటాలతో ఫోటోలకు ఫోజులిస్తూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు కానీ తెలంగాణ వాదాన్ని జాతీయ అంతర్జాతీయ వేదికల పై, విశ్వవిద్యాలయాల పరిశోధన సంస్థల, సభల్లోసమావేశాల్లో తెలంగాణ వాదాన్ని వినిపించిన పోరాట యోధుడి విగ్రహానికి పూలమాలలు వేయకపోవడంతో పార్టీ శ్రేణుల ఒంటెద్దు పోకడ ఇట్టే అర్థమవుతుందని మండల ప్రజలు ముక్తకంఠం ద్వారాఆరోపిస్తున్నారు. జయశంకర్ సార్ స్వగ్రామమైన అక్కంపేటలో ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిని అనుకోని ఉన్న ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్, తెలంగాణ తల్లి విగ్రహాలు ఉన్న పక్కనే ఉన్నప్పటికీ పార్టీజెండాను ఆవిష్కరించారు తప్ప సారు విగ్రహానికి కనీసం పూలమాలవేసి నమస్కరించిన పాపాన పోలేదని మండల ప్రజలు మండిపడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్నట్టు వ్యవహరిస్తున్నారు తప్ప మలిదశ ఉద్యమంలో తెలంగాణలోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాటగుత్వ అందుకున్నది మరిచారు. అక్కంపేటలో సార్‌కున్న స్థలాన్ని కూడా పాఠశాలకు ధారాదత్తం చేశారు. ఆయన తిరగని ప్రాంతం లేదు..తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు.. సీఎం కేసీఆర్‌కు ఉద్యమపాఠాలు నేర్పిన గురువుకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఇంతటి అవమానం జరగడం బాధాకరమని ప్రజలు అంటున్నారు. తెలంగాణఉద్యమకారులకైతే తెలంగాణనాదం, వాదం ఉండేదని వలసవచ్చిన నాయకులకు అధికారం కావాలి తప్ప తెలంగాణ ఆత్మగౌరవం వారికి ఎందుకని ప్రజలు బిఆర్ఎస్ నాయకులపై ఎద్దేవ చేస్తున్నారు.

విద్యతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

అందరికీ ఉచిత విద్యతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలని జన పోరాట సమితి వ్యవస్థాపకులు బొడ్డు భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హెచ్ఎం ఉమా మహేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కొఠారి కమిషన్ అమలు చేయాలి, దేశ భవిష్యత్తు తరగతి గదులు రూపుదిద్దుకుంటుందని అలాంటి విద్యను అంగడి సరుకుగా చేసి చదువును కొనుక్కునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. అలా కాకుండా విద్య ద్వారా ఉపాధి జీవన విలువలు పెంపొందించి జీవితంపై నమ్మకం ఏర్పడే విధంగా విద్యా వ్యవస్థను రూపొందించాలిని కోరారు.మన ఊరు మనబడి కార్యక్రమం మొక్కుబడిగా కాకుండా నమ్మకం విశ్వాసం కలిగే విధంగా రాజకీయ ప్రవేశంతగ్గించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉపాధ్యాయుతర స్కావెంజర్, వాచ్‌మెన్, పర్యవేక్షణ అధికారులను వెంటనే భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడుల్లో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా స్నాక్స్ పాలు పౌష్టిక ఆహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్, సురేష్, విద్యా కమిటీ చైర్మన్ చిలుక సదానందం, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, రాజమ్మ,కిరణ్ బాయ్, పద్మజా అనిత, ప్రసన్న, సునీత విద్యార్థులు పాల్గొన్నారు.

బల్దియా ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

నవతెలంగాణ-వరంగల్

ఉత్తమ సేవలు అందించిన ఐదుగురు బల్దియా కు చెందిన అధికారులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లాపరిధి ఆజామ్‌జాహి మిల్స్‌గ్రౌండ్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, కలెక్టర్ ప్రావిణ్య, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా చేతుల మీదుగా ఎం.రాజేష్-ముఖ్య ఆరోగ్యాధికారి, టి.శ్రీనివాసరావు-ముఖ్య ఉద్యానవన అధికారి, కొడారి సుష్మ- టిపిఓ, జే.సంపత్‌రెడ్డి-సానిటరీ ఇన్‌స్పెక్టర్, బోయిని సుమలత- ఎంఎఈ ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

వధూవరులను ఆశీర్వదించిన దొంతి



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన భూక్య కీమారాంకి దంపతుల కుమారుడు రాజేందర్-మంజుల వివాహ మహోత్సవానికి మాజీఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, మాజీఅధ్యక్షులు వేములపల్లి వెంకట ప్రసాద్, బీసీసెల్ ఖానాపూర్ మండలం అధ్యక్షులు వల్లె శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొనుకటి రాజు, ఎంపీటీసీ విజేకర్ రావు, కార్యదర్శి లింగాల మల్లికార్జున్, గాలి దేవేందర్, పోతరాజు అశోక్, ముంజాల రాజేంద్ర బాబు, పడకండి జలంధర చారి, కొనుకటి సదన్, చేపూరి సత్యనారాయణ, వార్డు సభ్యులు తండ గుట్టయ్య, వల్లె వీరస్వామి, తండా రమేష్, అనుముల రవిముంజాల, సంజీవ, కోరే మల్లయ్య, కట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

నేను బతికి ఉన్న అమరుడను

నవతెలంగాణ-నెక్కొండ



జూన్ 2 తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం పురస్కరిం చుకొని టిఆర్ఎస్ పార్టీ జెండాను బి ఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు, సామాజిక జాతీయ భావం గల ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తోటి తెలంగాణ ఉద్యమ అమరవీరులకు , శ్రీనివాస్‌నాయక్ ఫోటోకు దండావేసి కొవ్వొత్తితో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకష్ణ కమిటీ నివేదికలో నేను చనిపోయినట్టు మా పార్టీ నాయకులే నన్ను చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు పంపిణీ



నవతెలంగాణ-రాయపర్తి

పార్టీ కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని టిపిసిసి సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన చెందిన పాల సుధాకర్ గౌడ్ ప్రమాదవశత్తు తాటి చెట్టుపై నుండి జారిపడి మరణించగా అతని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ బీమా రూ.2 లక్షల చెక్కును శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో మతుడి భార్య చంద్రకళకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు కార్మిక, శ్రామిక కార్మికులను కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ నాయకుడు చిర్ర మల్లయ్య, రైతు విభాగం అధ్యక్షుడు చెరుకూరి నాగేశ్వరరావు, బిసి సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, మహిళా అధ్యక్షురాలు ఉగ మునీత, మండల నాయకులు కుందూరు విక్రం రెడ్డి, వల్లపు కుమార్, సురేందర్ రెడ్డి, కష్ణారెడ్డి, ఉకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు బూడిద రవి, డీజే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు రిజర్వేషన్ ఫలాలు అందించాలి

నవతెలంగాణ-శాయంపేట



రాష్ట్రంలో 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్‌లకు రిజర్వేషన్ ఫలాలు అందడం లేదని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్‌లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం హన్మకొండలోని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కట్ల శ్రీనివాస్, ప్రొఫెసర్ సీహెచ్.దినేష్‌కుమార్, గుండ్ర చంద్రశేఖర్, కసుపు వెంకటరమణ, గూళ్ల సత్తయ్య, బుర్రి సంపత్, పెండెం మధుసూధన్, రేగుల మొగిలి,ఉడుత మహేందర్, కోటి,రమేష్, బయ్య అశోక్, నీరటి రాజు,పల్లెబోయిన అశోక్,బయ్య స్వామి,పులి రజనీకాంత్,బుస్సా మల్లేశం, నీల రాజు,ఈర్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.